TIMES OF VARTHA (09-02-24f_times of varha main (13-2).qxd 2/9/2024 5:49 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 09 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 215 | పేజీలు 10 | వెల : 6/-

## ఆరుగ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం

- తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు
- ప్రజాభవన్ కంచె తొలగింపుతో ప్రజలకు స్వేచ్ఛ
- ఇచ్చిన హామీ మేరకు 2లక్షల ఉద్యోగాల భర్తీ
- మూసీ అభివృద్ధి,రంగారెడ్డి పాలమూరు పూర్తి చేస్తాం
- ఆర్థికంగా చిన్నాభిన్నం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పని
- ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

**హైదరాబాద్,ఫిబ్రవరి8 :** తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాడారని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ ముందున్న ఇనుప కంచెను తొలగించడం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ కలిగించామని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అన్నారు. ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ఇదని అన్నారు.టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. పెద్దఎత్తున మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు చేపడతామని.. ఆ నది మరోసారి హైదరాబాద్ జీవనాడిగా మారుతుందని చెప్పారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే పనిలో ఉన్నామని అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ కవితతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సామాన్య ప్రజల కోసం ప్రజాభవన్‌ను తెరిచామని చెప్పారు. ఆరు గార్యంటీలల్లో రెండింటిని అమలు చేశామని.. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి.. మాకు అప్పగించారని..ధనిక రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని చెప్పారు.



ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామని.. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. కాలానుగుణంగా హామీలను అమలు చేస్తామని.. ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో 1.8 కోట్ల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభవన్ కంచెను తొలగించారన్నారు. మిగతా 8లో..

## ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

- రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగింపు
- ఆహార ధరల్లో అనిశ్చితి కారణంగా ద్రవ్యోల్బణం
- మోనిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను వెల్లడించిన శక్తికాంత్ దాస్



**ముంబై,ఫిబ్రవరి8 :** కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ యధాతథంగా ఉంచింది. అంతా ఊహించినట్లుగానే రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. మంగళవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం వెల్లడించారు. భారత వృద్ధిరేటు చాలా మంది విశ్లేషకుల అంచనాలను మించి నమోదవుతోందని దాస్ తెలిపారు. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు. ఆహార ధరల్లో అనిశ్చితి ప్రధాన ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపుతోందని వివరించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతం లోపునకు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి మార్పులేదన్నారు. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి స్థిరంగా ఉంటుందని అంచనా వేశారు. వరుసగా 6వ సారి కీలకమైన రెపో రేటుని యధాతథంగా 6.50 శాతంగా కొనసాగించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో 'మోనిటరీ పాలసీ కమిటీ' నిర్ణయం తీసుకుంది. దీంతో గతేడాది ఏడాది ఏప్రిల్ నుంచి ఇదే రేటుని ఆర్బీఐ కొనసాగిస్తోంది. వృద్ధికి ఊతమివ్వడం, ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిధి దాటకుండా చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ చెప్పారు. రెపోరేటు విషయంలో సర్దుబాటు వైఖరిని పాటించాలని ఆరుగురు ఎంపీసీ సభ్యుల్లో ఐదుగురు అభిప్రాయ పడ్డారని చెప్పారు. ధరల పెరుగుదలను నిరంతరం పరిశీలించనున్నట్టు శక్తికాంత్ దాస్ చెప్పారు. కాగా 2024-25 మధ్యంతర బడ్జెట్‌ను మిగతా 8లో..

## హైదరాబాద్‌లో ఎన్ఐఎ సోదాలు

- వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ ఇంట్లో తనిఖీలు
- ఫోన్ తదితర వస్తువుల స్వాధీనం



**హైదరాబాద్,ఫిబ్రవరి8 :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజాము నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేపట్టారు. హిమాయత్ నగర్ లోని వరవరరావు అల్లుడు, సీనియర్ జర్నలిస్ట్ 'వీక్షణం' పత్రిక ఎడిటర్‌గా ఉన్న ఎన్.వేణుగోపాల్ పాటు ఎల్బీనగర్ లోని రవిశర్మ, అనురాధ దంపతుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. వేణు ఇంట్లో దాదాపు 5 గంటల పాటు తనిఖీలు చేశారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రవిశర్మ సెల్ ఫోన్, పాత పుస్తకాలు, పాత కరపత్రాలు సీజ్ చేశారు. ఈ నెల 10న విచారణకు రావాలని ఆదేశించారు. కాగా, ఇటీవల

## ఉభయసభలు నేటికి వాయిదా

- కాళోజీ కవితతో చెంపదెబ్బ
- నేడు గవర్నర్ ప్రసంగంపై చర్చ
- తొలిరోజు సభకు కెసిఆర్ డుమ్మా

**హైదరాబాద్,ఫిబ్రవరి8 :** ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగంలో కాళోజీ కవితను ప్రస్తావించిన అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు కవితతో గవర్నర్ తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. అయితే ఆ కవితలో గత ప్రభుత్వం తీరును ఎండగడుతూ గవర్నర్ వ్యాఖ్యలు చేశారు.' అధికారమున్నదని హద్దు పద్దు లేక.అన్యాయమార్గాల నార్జింపబూనిన .అచ్చి వచ్చే రోజులంతమైనాయి .అచ్చి వచ్చే రోజులంతమైనాయి!' అంటూ గవర్నర్ ప్రసంగాన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి గవర్నర్ చేసిన ఈ వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి. కాగా... గణతంత్ర దినోత్సవం రోజున గవర్నర్ స్పీచ్‌లో గత బీఆర్ఎస్ పాలనపై ఘాటైన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. మరోవైపు అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డుమ్మా కొట్టారు. శుక్రవారం ధన్యవాద తీర్మానం చేయడానికి ఆయన హాజరయ్యే అవకాశమున్నట్లు సమాచారం. శస్త్ర చికిత్స చేయించుకున్న కారణంగా గత అసెంబ్లీ సమావేశాలకు



కేసీఆర్ హాజరుకాలేదు.గవర్నర్ ప్రసంగం అనంతరం ఉభయసభలు వాయిదా పడ్డాయి. శుక్రవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ మిగతా 8లో..

## చంద్రబాబు సలహా మేరకు రేవంత్ నిర్ణయాలు

- టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలి
- విద్యుత్ సంస్థలో ఆంధ్రా వారి నియామకాలు
- సింగరేణి ఉద్యోగాలపై తప్పుడు ప్రకటనలు
- మీడియా సమావేశంలో కవిత విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి8 :** గురువు చంద్రబాబు బాటలో శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి నడుస్తు న్నాడని.. ఆయనలో పచ్చ రక్తం ప్రహిస్తోందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ ఛైర్మన్‌గా మహేందర్‌రెడ్డిని నియమించడంపై ఎమ్మెల్సీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని డిమాండ్ చేశారు. మహేందర్ రెడ్డిపై ఆరోపణల నేపథ్యంలో జ్యుడిషియల్ విచారణ జరిపించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో డీజీపీగా ఉన్న



మహేందర్ రెడ్డిని అప్పుడు రేవంత్ రెడ్డి దూషించారన్నారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి తక్షణమే తొలగించాలని కవిత డిమాండ్ చేశారు. మిగతా 8లో..

## శివబాలకృష్ణ అక్రమాస్తులపై ఇడి దృష్టి




### రంగంలోకి ఐటి అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి8 :** హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. శివబాలకృష్ణ ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులను తమకు ఇవ్వాలని ఏసీబీకి ఈడీ లేఖ రాసింది. మనీలాండరింగ్ కోణంలో ఆయనను విచారించనుంది. మరోవైపు శివబాలకృష్ణ బినామీ ఆస్తులపై కూడా ఐటీ అధికారులు విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తున్నది. అధికారాన్ని ఉపయోగించుకుని భారీగా అక్రమాస్తులను కూడబెట్టిన శివబాలకృష్ణను ఏసీబీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏసీబీ కస్టడీ బుధవారంతో ముగిసింది. 8 రోజుల కస్టడీలో చేపట్టిన విచారణలో రూ.250 కోట్ల అక్రమాస్తులను గుర్తించారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు రిజిస్టర్ అయినట్టు తేలిందని అధికారులు తెలిపారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్ కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో 29, ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, విశాఖపట్నంలో 3 ఓపెన్ ఎ లాట్లతోపాటు రూ.30.3 కోట్ల విలువైన 7 ఎలాట్లు, 3 విల్లాలను గుర్తించినట్టు తెలిపారు. బ్యాంకు లాకర్‌లో ఉన్న 18 తులాల బంగారం, ఓ పాస్‌బుక్‌ను జప్తు చేశామన్నారు. శివబాలకృష్ణ సోదరుడు శివనవీన్‌కుమార్ అరెస్టు తో మరో నలుగురు బినామీలను గుర్తించినట్టు చెప్పారు. శివనవీన్‌కుమార్ భార్య పేరిట మిగతా 8లో..

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా మనసాని కేఆర్ అర్హుడు



### పలువురు డిజెఎఫ్ నాయకులు వెల్లడి
### డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మీడియాను గాడిలో పెట్టేందుకు డిజెఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి వల్లే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పలువురు డిజెఎఫ్ నాయకులు సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వారన్నారు. ముందుగా డిజెఎఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు ఈ ప్రతిపాదనను సభ ముందుకు తీసుకువచ్చినప్పుడు సభ మొత్తం ముక్త కంఠంతో ఆమోదం తెలిపారు. జర్నలిజం లో 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. అలాగే తాను సొంతంగా పత్రికలు పెట్టిన అనుభవం, ఇప్పుడు డిజిటల్ మీడియాలో తన దైన ముద్ర వేయగలిగిన నిక్కచ్చి మనిషి కృష్ణారెడ్డి అని పలువురు కొనియాడారు. అలాగే జర్నలిస్టుల సాధక బాధలు తెలిసి వారికోసం సంఘం పెట్టి కొన్ని వేలమందికి మార్గ దర్శకుడు అయ్యాడని తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్ కొనియాడారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిత్యం పరితపించే కృష్ణారెడ్డి లాంటి వారు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి వరిస్తే ఆ పదవికే వన్నె తెగలరన్న విశ్వాసం ఉందని కీర్తించారు.

# విద్యతోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యం





### జిల్లా జడ్పీ సిఈఓ కాకరాల నరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

విద్యతోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని, విద్య ఆర్జన వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పడుతుందని జిల్లా జడ్పీ సీఈఓ కాకరాల నరేందర్ తెలిపారు. లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి సహకారంతో జిల్లా వయోజన విద్యాశాఖ అధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీపతి నగర్ లో ఏర్పాటుచేసిన వయోజన విద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వయోజనులతో అక్షరాలను దిద్దించి, అక్షరబ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నతంగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలకు ఓపిక ఎక్కువ అని, వారు అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించరని, మహిళల పట్టుదలకు అది నిదర్శనమన్నారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. మహిళలు కుట్టు మిషన్ నేర్చుకొని, ఆర్థికంగా బలపడాలని కోరారు. మందమర్రి చైతన్యవంతమైన ప్రాంతమని, ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో, ఉద్యమాల్లో ముందుండి పోరాడారని గుర్తు చేశారు. వయోజనులు విద్యను అభ్యసించడంతో సమాజంలో గౌరవం పెరుగుతుందని, ఎవరిపైన ఆధారపడే అవకాశం ఉండదని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ, విద్యకు వయస్సుతో పనిలేదని, చదువుకునేందుకు వయోజనులు ముందుకు రావాలని కోరారు. మహిళలకు విద్య అనేది ఆయుధమని, విద్యతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సదుద్దేశంతో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి గాదరాజు కల్పన, మున్సిపల్ డిప్యూటీ ఈఈ మిట్టపల్లి సుమతి, మెప్మా టిఎంసి ఏనుగు రఘురామ్, డిస్ట్రిక్ట్ కోర్ టీమ్ యూత్ అండ్ స్పోర్ట్స్ సభ్యుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, లయన్స్ క్లబ్ మంచిర్యాల గౌతమి అధ్యక్షుడు భీమా మల్లేశ్, కోశాధికారి బొద్దున ఉదయ్ కిరణ్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఉస్కమల్ల రాజేంద్ర ప్రసాద్, లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి అధ్యక్షురాలు, డిఆర్పి బండ శాంకరీ, డిఆర్పిలు అశోక్ రావు, కొండు జనార్ధన్, వెంకటేశ్వర్లు, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పులేటి నరేష్, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం నిర్వహకురాలు ఉప్పులేటి గోపిక, శిక్షకురాలు ఉప్పులేటి శారద, స్థానికులు రామసాని సోమయ్య, రామసాని శేఖర్, మంతెన సదానందం, అంతడుపుల మధుకర్ లు పాల్గొన్నారు.

## పోయిన డబ్బును తిరిగి బాధితునుకి అప్పజెప్పిన విద్యార్థులు

### విద్యార్థులను సన్మానించిన పట్టణ సిఐ

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి పట్టణంలో ఆర్ కె డిగ్రీ కళాశాలలో డిగ్రీ మూడవ సం. చదువుతున్న సంపత్ స్నేహితులు ప్రవీణ్, వినయ్ ముగ్గురు కలిసి కాలేజీ నుండి జీవదాన్ హాస్పిటల్ రోడ్డున వస్తుండగా, ఒక పర్సు దొరికింది. వారు వెంటనే డయల్ 100 కు కాల్ చేసినారు. ఆ తర్వాత విచారణ చేయగా పర్స్ పోగొట్టుకున్న వ్యక్తి పేరు కార్తీక్, లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామస్తుడు అని తెలిసింది. ఇతడు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పనిచేసుస్తూ ఉంటాడని, ఆ పర్సులో 23 వేల రూపాయలు ఉన్నాయని తెలవగా, అతనిని పోలీస్ స్టేషన్కు పిలిపించి, అతని డబ్బులను సంపత్ చేతుల మీదుగా సి ఐ చంద్ర శేఖర్ రెడ్డి ఇప్పించారు. ఈ విధంగా దొరికిన డబ్బులను వెంటనే పోలీసులకు తెలియజేసి, అప్పగించిన సంపత్, ప్రవీణ్, వినయ్ అతని స్నేహితులను సన్మానించిన పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సన్మానించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ ఏ చిన్న సమాచారమైన తెలియజేయాలన్నారు.

## ప్రజా చైతన్యం, ప్రజాహితం లక్ష్యంగా పనిచేసే వారంతా జర్నలిస్టులే

- డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా జర్నలిస్టులందరూ కూటమిగా ఏర్పడిన డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థాపించిన నాటినుండి దినదినాభివృద్ధి చెందుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే చిన్న, మధ్యశ్రేణి, పెద్ద పత్రికలతో పాటు న్యూస్ ఛానళ్లు, డిజిటల్ మీడియా ప్రతినిధులందరిని జర్నలిస్టులుగా గుర్తించి వారందరి సంక్షేమంకోరకు గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు వెళుతున్న అసోసియేషన్ డిజెఎఫ్ అని జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి అన్నారు. చిన్నా పెద్ద, కులం, మతం తారతమ్యం లేకుండా ప్రతి జర్నలిస్టుకు గుర్తింపు కావాలని, వారికి వారి కుటుంబానికి సంబంధించిన విద్య, వైద్యం, వంటి మౌలిక సదుపాయలతో, నివాసయోగ్యత కూడా కల్పించడం కొరకు ఇండ్ల స్థలాలు, రాయితీలతో కూడిన ఋణ సదుపాయాలు మంజూరు చేయాలని తమ ప్రసంగంలో ప్రభుత్వాన్ని కోరారు. వాటి సాధనకోసం జర్నలిస్టు సోదరులంతా కలిసి ఐకమత్యంగా పోరాటం చేయాలని, అందుకు డిజెఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కేవలం జర్నలిస్టుల సంక్షేమం హక్కుల సాధన మాత్రమే కాకుండా జర్నలిస్టుల సంస్కరణ కూడా ముఖ్యం అన్నారు. కొందరు పేరు మోసిన పత్రికలు, టివీ న్యూస్ చానళ్ల జర్నలిస్టులు డబ్బుకోసం అమ్ముడు పోయి, స్వార్థ ప్రయోజనాల కోసం జర్నలిజం విలువలను దిగజార్చేవిధంగా నిజాలను మార్చి రాయడం వల్ల నిజమైన జర్నలిస్టులకు సమాజంలో విలువ తగ్గిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. డిజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం, నిజాన్ని నిర్భయంగా రాయడం, విపరీత పరిస్థితులకు ధైర్యంగా నిలబడి పోరాడడం వంటి వాటిలో శిక్షణను కొనసాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే తప్పులను సమాజంలో జరిగే అరాచాకాలు ఎండగట్టడం ద్వారా ప్రజలకు న్యాయం చేకూర్చడంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఆటంకాలు ఎదుర్కోవడం జర్నలిస్టు నైతిక బాధ్యత అని గుర్తు చేసారు. ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోతే జర్నలిస్టుల వ్యతిరేకతను ఎదుర్కోవలిసి ఉంటుందని ఆయన వ్యాఖానించారు.

## పేదలకు అండగా నిలుస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట



రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లింగవ్వ గత పది రోజులుగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్ళారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి చికిత్స కొరకు రూ 200,000/- (రెండు లక్షల రూపాయల) ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఈ సందర్భంగా మదన్ మోహన్ ఆదేశించారు.

## పట్టణ సిఐ చంద్ర శేఖర్ రెడ్డికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డిని మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య మాదిగ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువజన అద్యక్షులు కోటి అశోక్ మాదిగ, బి ఎస్ పి పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర శివరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు గంగయ్య, తిప్పాపూర్ రాజయ్య, రాములు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పూజ గదిలో నిప్పంటుకుని మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ - మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని సువర్ణ వయసు 56 గత రెండు రోజుల క్రితం గదిలో పూజ చేస్తుండగా చీరకు నిప్పు అంటుకుంది. వైద్య చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పేదలకు అండగా నిలుస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట



రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన లింగవ్వ గత పది రోజులుగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకెళ్ళారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి చికిత్స కొరకు రూ 200,000/- (రెండు లక్షల రూపాయల) ముఖ్య మంత్రి సహాయ నిధి అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఈ సందర్భంగా మదన్ మోహన్ ఆదేశించారు.

## రాష్ట్ర సలహాదారుణ్ణి కలిసిన గౌడ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘ జిల్లా అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎన్నికైన నూతన కార్యవర్గం, ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను మర్యాద పూర్వకంగా గురువారం కలిసారు. గతంలో గౌడ సంఘానికి ఎంతో సహాయ సహకారాలు అందించారని ఇప్పుడు కూడా అదేవిధంగా మా సమస్యలను పరిష్కరించాలని, గౌడ కులస్తులకు అండగా ఉండాలని, మా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు కోరారు.

# ముమ్మురంగా కొనసాగుతున్న ఎల్‌పిజి సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి





ప్రజాపాలన సందర్భంగా ప్రజలు సమర్పించిన ధరఖాస్తులలో గ్యాస్ కనెక్షన్ కు సంబందించి అసంపూర్తిగా ఉన్న వివరాలను వెంటనే సేకరించి నిర్ధారిత యాప్ లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తహసీల్ధార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ అభయహస్తం క్రింద ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం త్వరలో అమలు చేయాలని, ప్రభుత్వం యోచిస్తున్న నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా సరైన వివరాలు పేర్కొనలేదని గమనించి తిరిగి అట్టి వివరాలు సేకరించవలసినదిగా ఆదేశించారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుల ఫోన్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను ప్రజలు సరిగా పొందుపర్చలేదన్నారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరి చేయుటకు ప్రత్యేక యాప్ ను రూపొందించిందని తెలిపారు. తప్పిదాలను సరి చేయుటకు ఏర్పాటు చేసిన గ్రామ, మునిసిపల్ వార్డు స్థాయి బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాలను విస్తృతంగా పర్యటించి వివరాలను సేకరించి ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా యాప్ లో వివరాలు ఎలా నమోదు చేయాలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సర్వే బృందాలు ఈ నెల 10 లోగా తప్పిదాలు నమోదు చేసిన దరఖాస్తుదారులను సంప్ర దించి సమగ్ర వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా పర్యవేక్షించవలసినదిగా ఎంపిడిఓ లు ఎంపీఓలు, మునిసిపల్ కమీ షనర్లు, తహసీల్ధార్లకు కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా సర్వే బృందాలకు సహకరించవలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

TIMES OF VARTHA (09-02-24f_times of varha main (13-2).qxd 2/9/2024 5:49 AM Page 3



# చెస్ పోటీలను విజయవంతం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:**
తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను విజయవంతం చేయాలని రాష్ట్ర చెస్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 11న ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పోటీలో గెలుపొందిన విజేతకు ఎస్ఆర్ఆర్ సౌజన్యంతో 5వేల రూపాయల నగదు బహుమతి అందజేయడంతో పాటు ఏజ్ గ్రూప్ నందు 9,11,13,15 సంవత్సరాలలోపు బాల బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు. పోటీలో పాల్గొనేందుకు సీనియర్లు 150 రూపాయలు, జూనియర్లు 100రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు చీఫ్ ఆర్బీటర్ అంబాలా కల్పనా సెల్ నెంబర్ 9030885774,8978146456 లను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి ఆదివారం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచి నైపుణ్యం కలిగిన చదరంగం కీరకారులకు ఓపెనింగ్ లతో కూడిన ఆటను అలవర్చుకునే విధంగా జిల్లా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.

## ఏఐటీయూసీలో చేరిన హైర్ బస్ డ్రైవర్లు




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
ఏఐటియూసి నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో వివిధ డిపోలకు సంబంధించిన హైర్ బస్ డ్రైవర్లు ఏఐటీయూసీలో చేరారు. వీరికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, అధ్యక్షుడు పి. నర్సింగరావు నాయకులు హనుమాన్లు, అనిల్, చక్రపాణి, సాయిలు, సంపత్ కార్మికులకు కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య సంస్థ అయిన ఆర్టీసీలో హైర్ బస్ డ్రైవర్లు అడ్డ కూలీల కంటే అద్వానంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎలాంటి హక్కులు లేకుండా, కనీస వేతనాలు అమలు గాకుండా, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ లాంటి చట్టాలు అమలు కాకుండా అధ్వానమైన పరిస్థితుల్లో ప్రభుత్వ యాజమాన్య సంస్థలో కార్మికులు పనిచేయడం మార్గం అన్నారు. హైర్బస్ డ్రైవర్ల కోసం ఏఐటియూసి ఎల్లవేళలా పోరాడుతుందని తెలియజేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గా నిరంతరం కార్మికుల సమస్యలపై పనిచేస్తున్నామని ఏఐటీయూసీగా హైర్ బస్ డ్రైవర్ల కోసం పనిచేస్తామని, హై ర్బస్ ర్బస్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆర్టీసీ ఉద్యోగులవలే వీరికి కూడా ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీలో చేరిన వారిలో హైర్బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి శివ కేశవ్, కోశాధికారి నవీన్, నాయకులు గంగాధర్, అనిల్, నరసయ్య, సిహెచ్ గంగాధర్, ప్రశాంత్, రాజేందర్, యాకూబ్ కార్మికులు తదితరులు చేరారు.

## లింగ్యా తండాలో అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన
## గ్రామ పంచాయతీ కార్యాలయం తనిఖీ

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**



ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రెండవ రోజు గురువారం కురవి మండలంలోని లింగ్యా తండాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులతో కలిసి పర్యటించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామంలో పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను చదివించారు. మరుగుదొడ్లను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రెటరీ ని ఆదేశించారు. తదనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులను పలకరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రాధాన్య అంశాలైన త్రాగునీరు, పారిశుధ్యం పై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట కురవి మండలంకు చెందిన ప్రత్యేక అధికారి నరసింహస్వామి, తాసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో సరస్వతి, పంచాయతీ సెక్రెటరీ శైలజ, గ్రామ సర్పంచ్ ధరావత్ రవి, పాఠశాల ఉపాధ్యాయులు రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బోధనతో విద్యార్థులలోని
## మెలకువలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**




ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో విద్యార్థులలోని మెలకువలను తీర్చిదిద్దుతున్నారని జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామ పంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ చదువుతున్న విద్యార్థుల యొక్క తెలివి తేటలను ప్రశ్నించగా వారి చెప్పిన సమాధానాలకు అధికారిణిని ముగ్దులయ్యారు. అక్కడ బోదించే ఉపాద్యాయుల ఉత్తమ భోధనతో విద్యార్దులను తీర్చి దిద్దే తీరు చాల బాగుందని సంక్షేమ అధికారిణి ఉపాద్యాయులను మెచ్చుకున్నారు. వారికి నిర్ణీత సమయంలో అందుతున్న పోషక ఆహార పదార్థాల మెనూ ను తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల చైల్డ్ ఆఫీసర్ వాహిని, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ హై స్కూల్ యాజమాన్యంపై
## ప్రభుత్వ గుర్తింపు రద్దు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




ఆర్మూర్లో లో గత ఎనిమిది నెలలుగా ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్న ఆల్ఫోర్స్ హై స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ గుర్తింపును రద్దు చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి నాగజ్యోతికి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉన్న నరేంద్ర హై స్కూల్ గుర్తింపును అద్దెకు తీసుకొని అనుమతి లేకుండా గత 8 నెలలుగా ఆల్ఫోర్స్ హైస్కూలు పేరుతో నడుపుతున్నారన్నారు. పుస్తకాలు, యూనిఫామ్స్ స్కూల్స్ పరిసరాలు ఆల్ఫోర్స్ పేరుతో నడుపుతున్నారని, నిజామాబాద్ జిల్లాలో కార్పొరేట్ హైస్కూల్ అనే పేరుతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆల్ఫోర్స్ పేరుతో అడ్మిషన్స్ చేయించుకొని నరేంద్ర హై స్కూల్ పేరుతో బోనఫైడ్స్ అందిస్తున్నారన్నారు. గత ఎనిమిది నెలలుగా మండల జిల్లా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున ఆల్ఫోర్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నరేంద్ర హై స్కూల్ ప్రభుత్వ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు వంశీ, మనోజ్, నగర నాయకులు ఆకాష్, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ
### పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా ఎఫ్.ఎల్.సీ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ సంబంధిత శాఖల అధికారులున్నారు.

## మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై16న సమ్మె,
## గ్రామీణ బందును జయప్రదం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**
కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలకు ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా ఈ నెల 16న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు ప్రజలకు కోరారు. కోటగల్లి లోని ఎన్ఆర్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పూర్ భూమయ్య, దాసు మాట్లాడుతూ మోడీ సర్కార్ 10 సంవత్సరాల పాలనలో ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని అప్పులకొంపకమాచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ తెచ్చి రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పుజెప్పే కుట్ర చేయగా రైతుల ప్రతిఘటనతో వెనక్కి తగ్గారని వారు తెలిపారు. ప్రపంచంలోని 125 దేశాల్లో భారత్ ఆకలిలో 11వ స్థానంలో ఉందని అయినా ఆత్మనిర్భార్ భారత్, మేకిన్ ఇండియా, ఈ ఆట రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, నేడు రామాలయ గుడి నిర్మాణం పేరుతో ప్రజల్ని వక్రమార్గం పట్టించే కుట్ర చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2014 స్వామినాథన్ కమిషన్ పేర్కొన్న దాని ప్రకారం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ రంగ ప్రవేటీకరణ నిలుపుదల చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే నిర్బంధించే విధానం మోడీ సర్కార్ అనుసరిస్తోందని వారు తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి అమలు చేస్తుందని లౌకిక విలువలకు సమాధి కడుతోందని వారు తెలిపారు. కేంద్ర బిజెపి సర్కార్ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలకు మతతత్వ ద్రోరణులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఏఐకెఎమ్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా నాయకులు దేవ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, ఆర్. బాబురావు, దేవన్న ఐఎఫ్టియు భూమన్న, నాయకులు సూర్య శివాజీ, జెల్ల మురళి, కాజా మొయినుద్దీన్, శివకుమార్ అబ్దుల్, జేపీ గంగాధర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు గిరిరాజ్
## ప్రభుత్వ కళాశాల నూతన కమిటీ ఎన్నిక
### అధ్యక్ష కార్యదర్శులుగా నగేష్, సలీం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




పిడిఎస్‌యు నగర కమిటీ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు ఎస్.కె. అషూర్ మాట్లాడుతూ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ల్యాబ్స్, లైబ్రరీ, బోధన, బోధనేతర సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాల కొరత ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి పిడిఎస్‌యు పోరాడుతుందన్నారు. విద్యాలయాల్లో కులమత అనే బేధాలు లేకుండా అందరూ సమానులే అనే ఆలోచన విధానం కలిగి ఉండాలని తెలిపారు. ప్రగతిశీల విధానంతో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా నాగేష్, ప్రధాన కార్యదర్శిగా సలీం ఉపాధ్యక్షులుగా భాను, రంజాన్, సహాయ కార్యదర్శిగా నసీర్, సంతోష్, కోశాధికారిగా అరుణ్ ను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 18 మంది విద్యార్థులు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. మొత్తం కళాశాల కమిటీ 25 మంది విద్యార్థులతో నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం
### మానవత్వం చాటుకున్న కట్ట మైసమ్మ ట్రాక్టర్ డ్రైవర్ల అసోసియేషన్

**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన రుద్ర సోమయ్య, పోలేపాక పాపయ్య చనిపోయారు వారి కుటుంబాలని పరామర్శించి కట్ట మైసమ్మ ట్రాక్టర్ యూనియన్ ద్వారా ఒకోక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని గురువారం కట్ట మైసమ్మ యూనియన్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కట్ల చంద్రయ్య,ఉపాధ్యక్షుడు భూపతి వెంకటేశ్, సభ్యులు పోలేపాక ముత్తయ్య,జక్కుల లింగయ్య,మద్దెల నర్సయ్య,పోలెపాక వెంకన్న,వెలిశాక వెంకటేశ్,శీలం లింగయ్య, జటంగి సతీష్, వీరబోయిన మహేష్,కట్ల సురేష్, నర్సయ్య , చిటుకుల శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ సిఐగా
## ఎస్.సైదయ్య బాధ్యతల స్వీకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**




అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ నూతన హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ) గా ఎస్. సైదయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో యాచారం పోలీస్ స్టేషన్ సిఐగా విధులు నిర్వర్తించిన ఆయన రాచకొండ సిపి జి.సుధీర్ బాబు ఉత్తర్వుల మేరకు అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడం జరిగింది.కాగా ఇక్కడ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన మన్మోహన్ బదిలీపై స్పెషల్ బ్రాంచ్ కు వెల్లడం జరిగింది.

TIMES OF VARTHA (09-02-24f_times of varha main (13-2).qxd 2/9/2024 5:49 AM Page 4



## సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఆర్డీఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ వారిదేనని, ఓటమిని జీవించుకోలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ లకు లేదన్నారు. వారు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని, లేనియెడల నియోజకవర్గంలో వారిని తిరగనియ్యమని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు, ఓరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ రామడుగు నవీన్, నాయకులు కుంచాల ప్రవీణ్ రెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, గుగులోతు భాస్కర్, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ పై మండల టాస్కుఫోర్స్ మీటింగ్ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల స్థానిక మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసులో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఈనెల 12వ తేదీన జరుగు కార్యక్రమంపై మండల టాస్కుఫోర్స్ మీటింగు ఏర్పాటు చేయనైనది ఈ మీటింగు కు ఎంపీపీ పూర్ణయ్య ,సూపర్డెంట్ రాజ్యలక్ష్మి,ఎంఈఓ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్థానిక హెడ్మాస్టర్ హాజరైనారు.ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ గారు ఈనెల 12వ తారీఖున జరగబోయే జాతీయ నిలుపురుగుల కార్యక్రమం పై అవగాహన కల్పించి ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు హాఫ్ టాబ్లెట్ రెండు నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఫుల్ టాబ్లెట్ వేయబడునని మన మండలంలో అర్హులైన పిల్లలు 7070 ఉన్నారని తెలియజేసినారు .అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అర్హులు కాదని వివరించినారు. ఈ మాత్రం ఆల్బెండజోళ్ళు 400 ఎంజి మాత్రల ఏదైనా తిన్న తర్వాతనే తీసుకోవాలని సూచించినారు .అదే విధంగా ఎవరికైనా ఆ రోజు వేసుకున్న వారికి ఎ రకమైన చిన్నచిన్న ఇబ్బందులు ఉన్న గ్రామ పరిధిలో సిస్టర్స్ కి తెలియజేయాలని తెలియజేసినారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీపీ పూర్ణయ్య కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తాఫ్ , సూపర్డెంట్ రాజ్యలక్ష్మి, సూపర్వైజర్లు వీరేందర్ ,వేమిశెట్టి కృష్ణారావు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఇంటింటికి సర్వే చేస్తున్న విద్యుత్ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీ పథకం లో ఒకటి ఐనా గృహ జ్యోతి పథకం అమలు లో భాగంగా మండలం లో ని అనేక గ్రామాల్లో ఇంటింటికి సర్వే చేస్తున్న విద్యుత్ అధికారులు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్ని విద్యుత్ అధికారు లకు సహకారం అందిస్తున్న వినియోగదారులు

## బోరు మోటర్ రిపేర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం నేరడ గ్రామంలో గత నెల రోజులు గ్రామ ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు తెలుసుకొని గ్రామ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ రమేష్, మండల ఎంపీడీవో టి శ్రీనివాసరావు, గ్రామలో వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న బోరు మోటర్ ను పరిశీలించి తక్షణమే రిపేర్ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు ఇవ్వడం జరిగినది. గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు పంచాయతీ సిబ్బంది శంకర్, నానయ్య, రవి శంకర్ ,మెకానిక్ హుస్సేన్ మియా, అనుసూరి శ్రీను ,సత్యానంద, మేడ భాస్కర్, వెంకన్న ,గోవిందు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



సింగరేణి ప్రాంతంలోని స్థానికులకే సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు ఇవ్వడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ, సింగరేణిలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ కల్పనకు కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు తక్కువ ఉండటం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారని, గత 30 ఏళ్లుగా స్థానిక యువకులు పడుతున్న బాధలను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అర్థం చేసుకొని, సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి, సింగరేణిలో యువకులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, వెంటనే ఆ విధంగా చర్యలు తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, నాయకులు కనకం రాజు, దుర్గం ప్రభాకర్, ఎండి సుకూర్, బుర్ర ఆంజనేయులు గౌడ్, బూడిద శంకర్, వడ్లూరి సునీల్ కుమార్, ఆకుదారి శ్రీనివాస్, ఎర్ర రాజు, రాయబారపు కిరణ్, గడ్డం శ్రీనివాస్, రెడ్డి ఐలయ్య, శేఖర్, మహిళా నాయకులు రాధ, స్రవంతి, శ్రీలత, సమత, సుమలత, రాజేశ్వరి, కనక లక్ష్మి, లావణ్య, నాయకులు రాచర్ల గణేష్, కొత్తపల్లి రాయమల్లు, రంజిత్, భూకాల సంతోష్, శివప్రసాద్ లు పాల్గొన్నారు.

## త్వరలో కనీస పెన్షన్ వెయ్యికి పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

బొగ్గు గని కార్మికులకు త్వరలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు అమల్లోకి వస్తుందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఎంఎస్ బొగ్గు క్షేత్ర ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి మంగళవారం ఢిల్లీలో బొగ్గు శాఖ కార్యదర్శి అమృతలాల్ మీనా ను కలిసి, గత సిఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో కనీస పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచాలని తీసుకున్న నిర్ణయం అమలుకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. దీనిపై బొగ్గు శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించి, త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎడపల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు హెచ్బీ పరీక్షలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రక్తహీనత లేకుండా చేయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రి ఆర్బీఎస్కే వైద్య బృందం గురువారం పాఠశాల విద్యార్థులకు హీమోగ్లోబిన్ (హెచ్బీ) పరీక్షలు నిర్వహించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం పాఠశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రక్తహీనత గల విద్యార్థులను గుర్తించి ఐరన్ టాబ్లెట్స్, ఇతర మందులు అందజేశారు.దీంతో పాటు విద్యార్థులకు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ భాస్కర్, పూర్ణ, ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓకు సమ్మె నోటీసు అందజేసిన జీపీ కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 16వ తేదీనుండి గ్రామ పంచాయతీ కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టనున్నట్టు మండల పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జంగం గంగాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు గురువారం ఎడపల్లి ఎంపిఓ సుబాష్ చంద్ర బోసుకు పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు.గత కొన్ని ఏళ్లుగా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, సమస్యల పరిష్కారం కోసం 16నుండి సమ్మెకు వెలుతున్నట్టు వారు పేర్కొన్నారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయి సైడ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షులు జి శ్రీనివాస్, రైమత్, కే రాజు, సంతు, స్వామి, గంగారం, మహేష్, తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నుండి పీజేఆర్ నగర్ కు వెళ్లే సీసీ రోడ్డు కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు పెండింగ్ నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, సి.ఎచ్ భాస్కర్, పోశెట్టిగౌడ్, మహేష్, మహబూబ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవేంద్రుని గుట్టపై జాతర

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ పరిధిలో గల దేవేంద్ర గుట్టపై నేడు జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మాఘమాస పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగుతుందని చెప్పారు. వివిధ గ్రామాల నుంచి ఆల యానికి భక్తులు పెద్ద ఎత్తున రావాలని సూచించారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## నిజామాబాద్ లో ది గ్రేట్ ఖలీ సందడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



వరల్డ్ మాజీ హెవీ వెయిట్ ఛాంపియన్ ది గ్రేట్ ఖలీ నిజామాబాద్ నగరంలో సందడి చేశారు. హెవీ వెయిట్ బాడీ బిల్డర్గా డబ్ల్యూ డబ్ల్యూ ఈ ఛాంపియన్గా ఆయన ప్రపంచవ్యాప్తంగా అభిమానులను పెంచుకున్నారు. అయితే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోర్గాంలో గల రియాజ్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ప్రారంభోత్సవానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. అయితే నిర్వాహకులు ఆయనను కామారెడ్డి నుంచి రిసీవ్ చేసుకుని నగరంలో ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున బౌన్సర్లతో భద్రత ఏర్పాట్లు చేశారు. ఆయన సభాస్థలికి చేరుకోగానే ప్రేక్షక అభిమానుల చప్పట్లు కేరింతలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. సుమారు 8 ఫీట్ల ఎత్తులో ఉన్న ఆయనను చూసేందుకు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు జనాలు పోటీపడ్డారు. అంత పెద్ద ఆజానుబావుడు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేయడంతో ఆయన రాక నలుగురు నోట ఖలీ మాట ప్రచారం జరిగింది.



TIMES OF VARTHA (09-02-24f_times of varha main (13-2).qxd 2/9/2024 5:49 AM Page 5



# ప్రకృతి పై అవగాహన కోసం ప్రకృతి శిబిరాల నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఉద్యాన వనంలో నిర్మల్ జిల్లాకు చెందిన పలు ప్రభుత్వం పాఠశాలలకు చెందిన నేషనల్ గ్రీన్ కోర్ప్స్ ( జాతీయ హరిత దళం) విద్యార్థులు నిర్వహించిన మూడు రోజుల ప్రకృతి శిబిరం గురువారం ముగిసింది. నిర్మల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు,జుమ్మారాత్ పేట్, ఎడిగావ్ ,కస్బా, కడ్తల్ సుమారు50 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్దులు ఈప్రకృతి శిబిరంలో పాల్గొన్నారు.రాష్ట్ర ఎన్జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, నిర్మల్ జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ ప్రకృతి శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జంతువుల సంరక్షణ, వాటి అలవాట్లు, జీవవైవిధ్యం, నక్షత్రాల పరిశీలన వంటి కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు.దీంతోపాటు సూర్యోదయం అనంతరం పక్షులను పరిశీలించి వాటి ధ్వనులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ట్రెక్కింగ్, కొండ ప్రాంతాల పరిశీలన వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పర్యావరణంలో



ఎన్ క్లోసర్ ల ఏర్పాటు వాటి పాత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాజెక్ట్‌లు, పోటీలు, ప్రకృతి శిబిరాలు వంటి కార్యక్రమాలు విభిన్న బోధనా కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి సంబంధించిన సమస్యలపై విద్యార్థులను సుస్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రేరేపించడం కోసం ప్రకృతి శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక సహజ వైవిధ్యం, వైవిధ్యమైన పర్యావరణ వ్యవస్థలు, వృక్షజాలం, జంతుజాలం, అలాగే వాటి మనుగడకు ఉన్న ముప్పులను అర్థం చేసుకోవడానికి,




ఆస్వాదించడానికి శిబిరాలు సహాయ పడతాయని వారన్నారు. అలీసాగర్ చెరువులో విద్యార్దులు బోటులో వెళ్లి పరిశీలన చేశారు. ప్రకృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ శిబిరంలో నైపుణ్యత ప్రదర్శించిన విద్యార్థులకు, టీచర్స్ కు నిర్వహకులు మెమొంటోలను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో టీచర్స్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో హెూటల్ మేనేజ్మెంట్‌తో ఉపాధి కల్పించడం అభినందనీయం

## రేయాన్ష్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రారంభోత్సవంలో వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ది గ్రేట్ ఖలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ లో రేయాన్ష్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలను నిజామాబాద్ లో ప్రారంభించడం అభినందనీయమని వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ది గ్రేట్ ఖలీ అన్నారు. నగరంలోని బోర్గం (పి) లో రేయాన్ష్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ను ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ప్రిన్సిపాల్ మహేందర్ గడ్డం, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ జగన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ది గ్రేట్ ఖలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో యువతకు ఉపాధి కల్పన దిశగా అడుగులు వేస్తూ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల నెలకొల్పడం ప్రశంసనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతి యువకులు చదువు మధ్యలో మానేసి ఉపాధి దిశగా అడుగులు వేస్తున్న వారికి ఈ హెూటల్ మేనేజ్మెంట్ కోర్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో ట్రైనింగ్ అనంతరం 100 శాతం ప్లేస్మెంట్ ఇవ్వడం నిరుద్యోగులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 62వ బ్రాంచ్ ను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించడం జిల్లా ప్రజలకు ఇదొక శుభ పరిణామం అన్నారు. ప్రిన్సిపాల్ మహేందర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ కు దీటుగా నిజామాబాద్ లో కళాశాల నెలకొల్పామని, జిల్లాలో ఉన్న యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కోర్సు ద్వారా ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ లు కిషోర్, శ్రీకాంత్, డైరెక్టర్ శ్రీ వాణి, పటేల్ ప్రసాద్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ని కలిసిన వి,జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ అఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి సర్కిల్‌లోని హైదర్ నగర్ డివిజన్, అల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్, కూకట్పల్లి డివిజన్ (పార్ట్) లలోని వివిధ సమస్యలపై, చేయ వలసిన అభివృద్ధి పనులపై మెమోరాండంను కూకట్పల్లి జోనల్ కమిషనర్ శ్రీమతి అభిలాష అభినవ్ ని కలిసి వినతి పత్రాన్ని అందించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, భానుప్రసాద్, కూన సత్యం గౌడ్ , ఏకాంత్ గౌడ్,బసంత్ ముదిరాజ్, యాదగిరి, ఉదయ్ రావు , ఎల్లారెడ్డి, పరశురామ్ ,శివ కుమార్, వివిధ కాలానిల అసోసియేషన్ సభ్యులు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోటుముకులలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల గోటుముకుల గ్రామములో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పంచాయతి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, సీతక్క ఆదేనుశారం ఈ నెల 7 వ తేదీ నుండి 15 వ తేదివరకు రాష్ట్రములోని అన్ని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు అధికారులతో కలిసి మాక్లూర్ మండల గోటుముకుల గ్రామం గాంధీ విగ్రహం చౌరస్తా పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ కార్యాక్రమం నిర్వహించారు. ఆయన చెత్తను శుభ్రపరిచి, జీపీ ట్రాక్టర్లో చెత్తనింపారు. మురికి కాలువలను శుబ్రపరిచారు. కార్యక్రమములో ఈయనతోపాటు మండల ప్రత్యేక అధికారి ముత్తన్న . మాక్లూర్ ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి. మాజీ సర్పంచ్ ప్రవీణ్ గ్రామ సెక్రెట్రి మోహన్, సిబ్బంది,అంగన్వాడి టీచర్స్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యేకు అయోధ్య రామమందిర నమూనా అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఉప్పు నవనీత, శ్రీనివాస్ దంపతులు కాగితం అట్టముక్కలతో తయారు చేసిన అయోధ్య రామమందిర నమూనాను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణకు అందజేశారు.ఈమేరకు గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యేను కలిసి మందిర నమూనాను అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నవనీత దంపతులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఉప్పుసురేష్, సృజన్, బాలకిషన్, ప్రభు, మురళి, రాజలింగం, భాస్కర్ తదితరులు ఉన్నారు.



# చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేసిన రోటరీ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్టిక్ మోయినాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సహాయార్థం నాలుగు చక్రాల తోపుడు బండ్లను ఉచితంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 2026 – 27నకు గవర్నర్ గా ఎన్నికైన ప్రముఖ వ్యాపారవేత్త ఉదయ్ పిల్లాని హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చిరు వ్యాపారాలకు సహాయార్థం తెలంగాణ జిల్లా వ్యాప్తంగా అందరి క్లబ్ ల సహకారంతో చిరు వ్యాపారాధనకు నాలుగు చక్రాల బండిని అందజేయడం జరిగినదని అన్నారు. ఇకముందు కూడా ప్రభుత్వ పాఠశాలలో బాలికల కోసం శోచాలయాలను నిర్మించడమే ధ్యేయంగా పెట్టుకున్నామని అన్నారు. తదనంతరం కార్యక్రమంలో వీరికి గౌరవప్రదంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా జితేంద్ర మాలాని, పీ డి జి హనుమంత్ రెడ్డి, సభ్యులు, ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమారి, బాబురావు, వి. ప్రకాష్ మిట్టల్, బెజ్గం అశోక్, హరి ప్రసాద్, రాజ్కుమార్ సుబేదార్, జ్ఞాన ప్రకాష్, పార్సి రాజేశ్వర్, శ్యామ్ అగర్వాల్, గోపాల్ సోనీ, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, శ్రీకాంత్ జవహర్, అంకిత్ సోనీ, గోవింద్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు భుజంగ లింగం ఆద్వర్యంలో క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సహకార చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు భుజంగ లింగం మాట్లాడుతూ.. సమాజంలో అవినీతిని నిర్మూలించడానికి అన్యాయాన్ని ఎదుర్కోవడానికి, సహకార చట్టం ప్రకారం ప్రజలకు అన్నివిదాలుగా ప్రజల పక్షాన వుంటూ పోరాడడానికి సమాచార హక్కుపరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హజార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గుప్తా, ఉపాధ్యక్షుడు సాంబార్ గిరి, జాయింట్ సెక్రెటరీ పిఆర్ కె. గుప్తా, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు సాయి కృష్ణ, బోధన్ డివిజన్ అధ్యక్షుడు పురంశేఖర్, నందిపేట్ రాము తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హయత్ నగర్ పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పోలీసులంటే నేరస్తులను శిక్షించడం శాంతి భద్రతలను పరిరక్షించడం మాత్రమే కాదని సందర్భం వచ్చినప్పుడు తమ మానవత్వాన్ని చూపుతామని చాటి చెబుతున్నారు హయత్ నగర్ పోలీసులు. హయత్ నగర్ బస్ స్టేషన్ సమీపంలో ఒక మహిళా వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ నిస్సాహాయక స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. అదే సమయంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పెట్రోలింగ్ మొబైల్ వాహనం 2 ఇన్చార్జి, హెచ్.సి పి.నరసయ్య(2091) డ్రైవర్ గణేష్ (ఎస్.పి.ఓ) లు తమ విధుల్లో భాగంగా అటువైపుగా వెళుతున్న క్రమంలో వృద్ధురాలు వారి కంటపడింది. వెంటనే వారి వాహనాన్ని ప్రక్కకు ఆపి వృద్ధురాలి వద్దకు వెళ్లి ఆమె పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సదరు వృద్ధురాలని అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో గల ఆలేటి ఆశ్రమానికి తీసుకువెళ్లి అందులో చేర్చారు. హయత్ నగర్ జాతీయ రహదారి వెంట ఎందరో వాహనదారులు బాటసారులు రాకపోకలు కొనసాగిస్తున్న వృద్ధురాలిని పట్టించుకోకపోయినా సకాలంలో హయత్ నగర్ పెట్రోలింగ్ మొబైల్ పోలీసులు స్పందించి వృద్ధురాలికి సాయం అందించడం పట్ల అక్కడ ఉన్న ప్రజలు వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా రెండవ వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ ఆలయ కమిటీ ఛైర్మన్ దొడ్ల వెంకటేష్ గౌడ్



టైమ్స్ అఫ్ వార్త - శేరిలింగంపల్లి

124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో గల శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం రెండోవ వార్షికోత్సవం శుభ సందర్భంగా సాయిబాబా దేవాలయం లో ఉదయం ప్రాతఃకాల హారతి తరువాత రుద్రాభిషేకం, మధ్యాహ్న హారతి తదుపరి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్ని కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ ఆలయ కమిటీ చైర్మన్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరవడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ చేతుల మీదుగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది.

# గృహలక్ష్మి పథకానికి సంబంధించిన వివరాలు ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్



గృహలక్ష్మి పథకానికి పూర్తి వివరాలు అందించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి చెప్పారు. 200 యూనిట్ల విద్యుత్ కరెంట్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని గుర్తు చేశారు. దీనికోసం లబ్ధిదారులను విద్యుత్ సిబ్బంది గుర్తించడం జరుగుతుందన్నారు. ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్,తో పాటు ఫోన్ నెంబర్ వివరాలు ఇవ్వాలని సూచించారు.

# భారీ మెజారిటీతో బిజెపి ఎంపీని గెలిపించుకుందాం

## మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి అన్నారు. గావ్ చలో అభియాన్ పల్లె కు పోదాం అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి డిచ్పల్లి మండలం లోని సుద్దపల్లి గ్రామంలో పల్లనిద్ర ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 51% ఓట్లు సాధించే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు భూషణ్, ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ మహేందర్ గౌడ్, మహేందర్ ,వినోద్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
09-02-2024



## గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, ఇండ్లు మంజూరు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




జిల్లాలోని చెన్నూరు మండలం బావరావుపేట లో భూకబ్జాదారుల అక్రమ పట్టాలను రద్దుచేసి, ఇండ్లు లేని నిరుపేదల వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఐదు లక్షల రూపాయల అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రంజిత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, బావరావుపేట శివారు సర్వే నెంబర్ 8లోని 27 ఎకరాల ప్రభుత్వ భూముల్లో గత సంవత్సరం కాలంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం కొనసాగుతుందని, సుమారు 600 మంది పేదలు గుడిసెలు వేసుకొని, రాత్రి పగలు అక్కడే నివసిస్తూ, పనులు చేసుకొని, జీవిస్తున్నారని తెలిపారు. గుడిసె వాసులకు పట్టాలు, ఐదు లక్షల రూపాయలు అందజేస్తూ, వారికి కనీస మౌలిక సదుపాయాలు, మంచినీళ్లు, విద్యుత్, రోడ్లు వేయాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొడ్డెంకి చందు మాట్లాడుతూ, ఇల్లు లేని పేదలు గత సంవత్సర కాలంగా ఎండకు వానకు చలికి తట్టుకొని అక్కడ నివసిస్తున్నారని, గత పాలకులు డబుల్ బెడ్ రూం ఇల్లులు ఇప్పిస్తామని మోసం చేయడం మూలంగానే ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారనే విషయాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచించాలని కోరారు. ఇళ్ల స్థలాలకు పట్టాలు, విద్యుత్, మంచినీళ్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల పోరాటంలో పేదలపై నమోదైన కేసులు ఎత్తి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి రాజేశ్వరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం బ్రహ్మయ్య, కన్వీనర్ ఉమారాణి, కమిటీ సభ్యులు నగేష్, రేణుక, సమ్మక్క, మణి, కామెర సరిత, సునీత, ఎల్లక్క, బోండ్ల సరిత, నాగజ్యోతి, కరింబి, స్వర్గం పోసక్క, సమ్మక్క, రాజేశ్వరి, మంజుల లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కాలేజీ లోకి వచ్చి భయబ్రాంతులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

**పోలీసులకు ఫిర్యాదు చేసిన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న ప్రభ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మార్నింగ్ వాకర్స్ మంటూ హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి అడ్డదారిలో చొరబడి కళాశాల వెనుక వైపు వేసిన ముళ్ళ కంచెను,దానికి మద్దతుగా ఉన్న రాతి స్తంభాన్ని తొలగించడమే కాకుండా తీవ్ర భయాందోళనలకు గురిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జ్యోత్స్న ప్రభ గురువారం హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.బాధితురాలి కథనం ప్రకారంగత కొద్ది రోజులుగా మార్నింగ్ వాకర్స్ మంటూ కొందరు వ్యక్తులు గుంపులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి ముళ్ళ కంచె తొలగించి వస్తున్నారని,ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు హయత్నగర్ పోలీసుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు.అయినా ఇదే తంతు పునరావృతం కావడం జరుగుతుందని,ఈ విషయంపై వారిని ఇలా రావడం సరికాదని, కావాలంటే ప్రిన్సిపాల్ సెక్రటరీ నుండి అనుమతి తీసుకుని రావాలని లేదా వాకింగ్ చేసుకోవడానికి మెయిన్ గేట్ నుండి రావాలని తాను సూచించడం జరిగిందన్నారు.తనను మహిళా అని చూడకుండా తీవ్ర అభ్యంతరకరమైన పదజాలంతో ఒక వ్యక్తి దూషించడం జరిగిందని తన పేరు వెంకటేష్ గా అతను పరిచయం చేసుకున్నాడని,కావున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జోష్ణ ప్రభ హయత్ నగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ జోష్ణ ప్రభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నరసింహా తెలిపారు.

## ఆక్స్ఫర్డ్ స్కూలుకు అథ్లెటిక్స్ వివరాలు ఛాంపియన్షిప్

**స్కూల్ యాజమాన్యానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ను ఆక్స్ఫర్డ్ స్కూల్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారంలోని రాజారాం స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన ఆక్స్ఫర్డ్ కరస్పాండెంట్ మామిడ్ల మోహన్ ను అథ్లెటిక్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, ఉపాధ్యక్షుడు వై. ఆర్. డేవిడ్, అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మార్టిన్, కపిల్, ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఛాంపియన్షిప్రోఫీని అందచేయడంతో పాటు యాజమాన్యాన్ని ఘనంగా సమర్పించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలోని నలుమూలల నుంచి సుమారు 200 కు పైన అథ్లెట్స్ పాల్గొన్నట్లు అసోసియేషన్ కార్యదర్శి యు. రాజా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో పెద్ద విద్యాసంస్థలు ఉన్నప్పటికీ పట్టుదలతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ చిన్న ప్రైవేటు పాఠశాల అయినా నేడు జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ ఘనత సాధించిన ఆక్స్ఫర్డ్ మేనేజ్మెంట్ కు ముఖ్యంగా కరస్పాండెంట్ మామిడ్ల మోహన్ ను ఒలంపిక్ సంఘం తరపున అభినందించారు. మిగతా ప్రవేట్ పాఠశాలలు ఆక్స్ఫర్డ్ స్కూలును ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని, పిల్లలని క్రీడల్లో ప్రోత్సహించాలని ఆయన కోరారు.

# సింగరేణి అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**మరిన్ని కొత్త ఉద్యోగాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి**

**డిపెండెంట్ల ఉద్యోగ అర్హత వయస్సు సడలింపుకు కృషి**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ఉద్యోగాలు,గనులు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**







టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:
తెలంగాణ నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్న మాటను వెంటనే నిలుపుకున్నామని, ఇంతకుముందు వైద్య శాఖలో సుమారు 7000 ఉద్యోగాలు కల్పించగా, సింగరేణిలో 441 ఉద్యోగాలను కల్పించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బుధవారం జరిగిన సింగరేణిలో కొత్త ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో మాదిరిగా కాకుండా సింగరేణిని కార్మికుల సంస్థగా రూపుదిద్దుతున్నామన్నారు. ప్రతి ఏడాది సింగరేణిలో కొత్త ఉద్యోగాలను కల్పిస్తూ, పూర్తి స్వేచ్ఛ కల్పిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రశ్నించే ప్రతి వారిపైన కేసులు పెట్టి, వేధించిందని ఆరోపించారు. కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి ప్రాంతంలో సింగరేణి నిధులతో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారసత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడానికి గల అవకాశాలు తప్పక పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాటకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో పుట్టి పెరిగిన తనకు కార్మికుల కష్టసుఖాలు తెలుసునని తెలిపారు. సింగరేణిని మరింత పటిష్ట పరుస్తామని, కొత్తగా గనులు తేరుస్తామని, సింగరేణి నీ ప్రైవేటీకరణ నుండి కాపాడుతామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు ఎవరు ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వం ఇప్పుడు మీ ముందుకు వచ్చిందన్న విషయాన్ని తెలియజేయడానికే హైదరాబాద్ నగరంలో కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక అతిథి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు కోల్పోయిన హక్కులను సంక్షేమాన్ని తిరిగి అందించడమే తమ ధ్యేయ మని, సింగరేణికి మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సింగరేణి అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి అనేక సూచనలు చేశారు. సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే వినోద్, కోవా లక్ష్మి, పాయం వెంకటేశ్వర్లు,ఠాకూర్ మక్కన్ సింగ్, కొక్కిరాల ప్రేంసాగర్ రావు, డాక్టర్ మట్ట రాఘవయ్య, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ, ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి,కో ఆర్డినేషన్ జనరల్ మేనేజర్ ఎం సురేష్, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ దేవేందర్, పర్సనల్ జనరల్ మేనేజర్ బసవయ్య, హనుమంతరావు లు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించండి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

**మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గురువారం సంకినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు హయంలోనే అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆయన తెలిపారు. 2014లో భువనగిరి ఎంపీ సీటు కైవసం చేసుకున్నాను. నేషనల్ హైవే 365 బి కేంద్రంతో పోరాడి కొట్లాడి తుంగతుర్తి ప్రజల ఆశలను నెరవేర్చిన ఘనత ఆనాటి నుండి ఈనాటి వరకు ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత ఒక బూర నర్సయ్య కి దక్కిందన్నారు. తెలంగాణలోని 17 పార్లమెంట్లో భువనగిరి నెంబర వన్ గా ఉంచాలని సంకల్పంతో అనేక విజయాలను సాధించిన వ్యక్తి బూర నర్సయ్య గౌడ్, ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు నన్ను మరోసారి ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించి నన్ను దీవించాలని ప్రజలను వేడుకుంటున్నాను. తుంగతుర్తి గ్రామపంచాయతీ నుండి మెయిన్ రోడ్ వెంబడి ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఆసియాలోనే దాదాపు 32 వేల ఆపరేషన్ చేసి టాప్ లో ఉండి మంచి పేరు తెచ్చుకున్నాను ప్రజలకు సేవ చేయాలనే ఒక దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చాను. తెలంగాణ ఉద్యమంలో వినూత్న రీతిలో పాల్గొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణను సాధించుకున్నాము. గీగా ఫౌండేషన్ ద్వారా నరసన్న భీమా కుటుంబానికి దీమా అనే ఒక ప్రమాద బీమా ప్రతి ఒక్కరు 150 రూపాయలతో సభ్యత్వ రుసుము ఏడాది వరకు 5 లక్షల ప్రమాద బీమా ప్రతి ఒక్కరు బ్యాంకులలో అప్లై చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకినేని రవీందర్రావు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ పెండెం యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ లింగయ్య ఎంపిటిసి ఉప్పుల లింగయ్య మండల ఉపాధ్యక్షుడు కత్తుల నరేష్, మల్లెపాక సుధాకర్, మాజీ వార్డు సభ్యులు బీజేవైఎం మండల నాయకులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




## మాజీ మంత్రి నర్సారెడ్డి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఇటీవల కన్నుమూసిన మాజీ మంత్రి నర్సారెడ్డి దశదిన కర్మకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. హైదరాబాద్ లో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరయ్యి నర్సారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సార్వత్రిక సమ్మెకు పెన్షనర్ల మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, పెన్షనర్ల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఈనెల 16న జరగనున్న సార్వత్రిక సమ్మెలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మద్దతు తెలిపింది సమ్మెలో పాల్గొంటామని ప్రకటించింది. ముఖ్యంగా కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పెన్షనర్లకు ఇన్కమ్ టాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ధరల పెరుగుదలను అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలన ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించాలని, వివిధ శాఖలలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదితర డిమాండ్లతో జరగనున్న ఈ సమ్మెను ప్రజలందరూ భాగస్వాములు కావాలని, సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు, జిల్లా కార్యదర్శి మదన్మోహన్, కోశాధికారి నారాయణ, జిల్లా నాయకులు ప్రసాద్, రాధాకృష్ణ, స్వరూప రాణి, బేబీరాణి, బన్సిలల్, లావు వీరయ్య, పురుషోత్తం, పుష్పవల్లి, బట్టి గంగాధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
09-02-2024



# అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాపులను తొలగించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్నారని, వాటిని వెంటనే రద్దు చేయాలంటూ సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయం అధికారి విఠల్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ షాపులు బందు చేస్తున్నామని ప్రకటించాక ప్రజలందరూ ఎంతో సంతోషించారని కానీ బోధన్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్, బోధన్, సాలుర, కోటగిరి, రుద్రూర్, చందూర్, మోస్రా మండలాలతో పాటు గ్రామాలలో అనుమతి లేని బెల్టు షాపులను విచ్చలవిడిగా నడుపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని, తాగుడు వ్యసనానికి బానిసలు అయిన వారు కుటుంబంలో గొడవలు పడుతున్నారని, ఎక్సైజ్ అధికారులు వెంటనే నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సీతారాం, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు నాగమణి, జిల్లా నాయకురాలు బీపాషా బేగం, లక్ష్మీబాయి, కమల, వరలక్ష్మి, సిహెచ్. గంగయ్య, గణపతి, పోశెట్టి, శంకర్, కబీర్ ఖాన్, రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ బాక్సింగ్‌లో సెమీ ఫైనల్‌కు చేరుకున్న నిఖత్ జరీన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ ఇంటర్నేషనల్ స్టార్ బాక్సర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత నిఖత్ జరీన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో సెమీఫైనల్ కు చేరుకుంది. బల్గేరియా లోని సోఫియా సిటీలో జరుగుతున్న 75వ స్ట్రాండ్జా ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా ఇండియన్ బాక్సర్ నిఖత్ జరీన్ 50 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరీలో తలపడుతుంది. తాజాగా జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఫ్రాన్స్ దేశానికి చెందిన పారిస్ ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ డెఫిటెడ్ బాక్సర్ కదిరి బాసిల్లా ను 5 - 0 పాయింట్ల తేడాతో ఏకపక్షంగా ఓడించి సెమీ ఫైనల్ కు ప్రవేశించింది. దీంతో ఈనెల 10న ఆతిథ్య దేశ ప్రత్యర్థితో సెమీఫైనల్స్ లో తలపడనుంది.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో జిల్లాకు నాలుగు గోల్డ్ మెడల్స్

## మెడల్స్ సాధించిన వారిలో వెంకటేష్, ఎస్.కె. నేహా, శేజ్రా, నేహా బేగం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో జిల్లా రెజ్లర్లు నాలుగు గోల్డ్ మెడల్ సాధించారు. వరంగల్ జిల్లా హనుమకొండలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి గ్రికో రోమన్, ఫ్రీ స్టైల్ రెజ్లింగ్ పోటీలలో భాగంగా ఆర్మూర్ కు చెందిన నేహా బేగం 42 కేజీల వ్యక్తిగత శరీర బరువు పెరిగిన గోల్డ్ మెడల్ సాధించింది. 36 కేజీల విభాగంలో కామారెడ్డికి చెందిన లావణ్య గోల్డ్ మెడల్ సాధించింది. అదేవిధంగా బాలుర విభాగంలో టీ. వెంకటేష్ 38 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 20 బాలికల విభాగంలో 76 కేజీల విభాగంలో షేక్ నేహా గోల్డ్ మెడల్, 56 కేజీల విభాగంలో షేజ్రా మోయిాన్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం, ఉపాధ్యక్షుడు రాజ్కుమార్ సుబేదార్, నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు. కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్ తదితరులు మెడల్ సాధించిన విజేతలను అభినందించారు. నిజామాబాద్ జిల్లా మల్లయోధుల బృందానికి టి. శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా బృందానికి సాయిలు కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

# నిరుద్యోగ యువతకు హోటల్ మేనేజ్మెంట్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




హోటల్ మేనేజ్మెంట్ పూర్తి చేయడం ద్వారా నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నిజామాబాద్ మొదటి మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. రియాన్ష్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ విదేశాలలో ఉద్యోగాలు చేసి, నిజామాబాద్ లో హోటల్ మేనేజ్మెంట్ కళాశాలను ప్రారంభించడం జిల్లా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. నిరుద్యోగులకు, చదువు మానేసిన విద్యార్థులకు ఇది ఒక అద్భుత అవకాశమన్నారు. హోటల్ మేనేజ్మెంట్ కోర్స్ పూర్తి చేసిన వెంటనే ఈ కళాశాల నుంచి దేశ విదేశాలలో ప్లేస్మెంట్ కల్పించడం మంచి విషయం అన్నారు. ఈ ప్రాంతంలో హోటల్ మేనేజ్మెంట్ కళాశాలను ప్రారంభించిన జగన్, మహేందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ ని హోటల్ మేనేజ్మెంట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేందర్ గడ్డం, ఇంచార్జీ లు కిషోర్, శ్రీకాంత్, డైరెక్టర్ శ్రీ వాణి, పటేల్ ప్రసాద్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సరిహద్దుల్లో మహాధర్నా..

**న్యూఢిల్లీ:** పంజాబ్ రైతులు ఫిబ్రవరి 13, మంగళవారం ఢిల్లీ సరిహద్దుల్లో తలపెట్టిన మహాధర్నా నిరసనని అపేందుకు కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, అర్జున్, నిత్యానంద రాయ్ చండీగడ్ తరలివెళ్లారు. అక్కడ రైతు నేతలతో పరిష్కారం కోసం చర్చలు జరుపుతారని సమాచారం. మూడేళ్ల క్రితం వ్యవసాయం చట్టాలను వ్యతిరేకిస్తూ.. పంజాబ్ రైతులు నెలల తరబరి చేసిన ధర్నా వల్ల మోదీ ప్రభుత్వం చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. మరో మూడు నెలల్లో లోక్ సభ ఎన్నికల దృష్ట్యా మరోసారి అలాంటి ధర్నా జరగకుండా ఉండేందుకు బీజేపీ మంత్రులు.. రైతుల వద్దకు చర్చలు జరిపేందుకు పరుగులు తీశారు. కనీస మద్దతు ధర కోసం ప్రత్యేక చట్టం, పంట బీమా, రైతు బీమాలు ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్లు కోసం ఢిల్లీ సరిహద్దులలో రైతులు ఫిబ్రవరి 13న రైతు ట్రాక్టర్ మార్చ్ నిరసన భారీ స్థాయిలో చేపట్టనున్నారు. అలాగే 2020లో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చేసిన ధర్నాలో రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఢిల్లీ-నోయిడా సరిహద్దులో రెండు రోజులుగా ఉత్తర ప్రదేశ్ రైతుల నిరసన జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న తమ భూములకు బదులుగా పరిహారం పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళల్లో సామాజిక చైతన్యం పెంపొందించాలి

## డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమరయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వివోఏలు అందరూ బాధ్యతయుతంగా విధులను నిర్వర్తిస్తూ వివో ప్రతినిధుల సమన్వయ సహకారంతో మహిళల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించుటకు కృషి చేయాలని డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమరయ్య సూచించారు. గురువారం మండలంలోని ఇల్లంద గ్రామంలో వివో ప్రతినిధులకు వివోఏలకు క్లస్టర్ లెవెల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ... పేద మహిళ ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు. లోకోస్ యాప్ లో ప్రొఫైల్ డాటాను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన ఫుడ్ ప్రాసెసింగ్ (పీఎంఎఫ్ఎంఈ), న్యూ ఎంటర్ప్రైజెస్ (పిఎంఈజిపి) ఎస్విఈపి రుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు నెలకొల్పి జీవనోపాదులను పెంపొందించుకొనుటకు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐబి ఎపిఎం ఎర్రబెల్లి వేణుగోపాల్, పంచాయితీ సెక్రటరీ రామారావు, వివో ప్రతినిధులు సంధి పద్మ, భాను, అనిత, నజీమా, సుమలత, లక్ష్మి, వివోఏలు ఆకుల స్రవంతి, రమ్య, రమా, కత్తి స్రవంతి, శోభా, రోజా, మమత, పద్మవతి తదితరులు పాల్గొన్నారు.

# కూలి పనికి వెళ్లిన వివాహిత అదృశ్యం

టైమ్స్ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



కూలి పనికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునిసిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డు నందు గల రైస్ మిల్లు వద్ద నివాసం ఉండే రాచూరి జయమ్మ (24) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేది. జనవరి 27వ తేదీన ఉదయం పనికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరింది. గత 12 రోజుల నుండి చుట్టుపక్కల, బంధువులు, తల్లి గారింటి వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. మహిళ చామన చాయ రంగు, నల్లటి జుట్టు, గుండ్రని ముఖం, బ్లూ కలర్ టాప్ రెడ్ కలర్ లెగ్గిన్ ప్యాంటు ధరించి ఉన్నదని సీఐ తెలిపారు. వివాహిత తల్లి ఎల్లమ్మ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తనయుడు కేఆర్ దిలీప్ రాజు

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కాంటెస్ట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి తండ్రి పోలపల్లి మల్లారెడ్డి ఇటీవల కాలంలో మరణించగా, గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమములో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తనయుడు కేఆర్ దిలీప్ రాజ్ పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి నరోత్తం రెడ్డి, ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మారినేని వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ గ్యాదరి భాస్కర్, నరసింహుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం సాయిగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ప్రమాదం

## కూలిన ప్లాట్‌ఫారమ్ సైడ్ వాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మెట్రో గోకుల్‌పురి స్టేషన్‌లో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. గోకుల్‌పురి మెట్రో పింక్‌లైన్ స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్ సైడ్ వాల్‌లో కొంత భాగం కూలిపోయి రోడ్డుపై పడింది. ఉదయం సమయం కావడంతో మెట్రో స్టేషన్ దిగువన వెళ్లే రోడ్డుపై జనం రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ప్లాట్ పారమ్ సైడ్ వాల్ కూలిపోవడంతో భయాందోళనకు గురి అయ్యారు. శిథిలాలలో ఒకరు చిక్కుకోగా, 3 నుంచి 4 మందికి గాయాలైనట్లు వార్తలు కూడా వస్తున్నాయి. ఘటనా సమయంలో స్కూటర్‌పై వెళుతున్న వ్యక్తి శిథిలాల కింద చిక్కుకున్నారు. కొందరి సహాయంతో పోలీసులు బయటకు తీశారు. క్షతగాత్రులను జీటీబీ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను గుర్తించేందుకు చర్యలు చేపట్టి మరింత సమాచారం సేకరిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే జేసీబీ, క్రేన్ సహాయంతో శిథిలాలను తొలగించారు. ఈ ఘటనపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నామని ఉత్తర ఢిల్లీ డీసీపీ తెలిపారు. అదే సమయంలో, ఈ ప్రమాదం తర్వాత, మెట్రో యొక్క కొత్త మార్గాలలో పింక్ రూట్ ఒకటి కాబట్టి నిర్మాణ పనుల నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# ఐనవోలు మల్లన్నకు ప్రత్యేక పూజలు







టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హనుమకొండ జిల్లాఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానములో గురువారం మాసశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, శ్రీ స్వామి వారి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు అయినవోలు మధుకర్ శర్మ, వేదపండిట్ గట్టు పురుషోత్తం శర్మ, అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో 8వ తరగతి విద్యార్థిని మృతి

**సిద్ధిపేట:** గుండెపోటుకు సంబంధించిన విస్మయం కలిగిస్తున్నాయి. ఒకప్పుడు వయసు మళ్లిన వారిలోనే గుండె పోటు సంబంధిత సమస్యలు వచ్చేవి. కానీ ప్రస్తుతం పట్టుమని పాతికేళ్లు కూడా నిండకుండానే గుండెపోటు కారణంగా మరణిస్తున్నారు. ఇలాంటి దారుణ సంఘటనలు దేశవ్యాప్తంగా ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. ఇక ఇటీవల పాఠశాల విద్యార్థులు సైతం గుండెపోటు బారినపడుతుండడం, ఆందోళన కలిగిస్తుంది. చిన్నారుల్లో గుండె పోటు రావడం ఏంటని అటు నిపుణులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత గుండెపోటు సమస్యలు ఎక్కువవుతున్నాయి.

గుండెపోటు బారిన పడుతోన్న వారిలో భారతీయులే అత్యధికులు కావడం కూడా చర్చనీయాంశంగా మారుతోంది. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణలోని సిద్ధిపేటలో ఓ చిన్నారి గుండెపోటుతో మరణించడం స్థానికంగా ఆందోళన కలిగించింది. వివరాల్లోకి వెళితే.. సిద్ధిపేటకు సమీపంలో ఉన్న తడ్కపల్లి గ్రామానికి చెందిన అంబటి లక్షణ్య అనే 13 ఏళ్ల చిన్నారికి మంగళవారం నుంచి జ్వరంతో బాధపడుతోంది. ఇదే సమయంలో డాక్టర్ రాసిచ్చిన మందులను ఉపయోగించింది. అయితే బుధవారం బాత్ రూమ్‌లో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే అలర్ట్ అయిన కుటుంబ సభ్యులు చిన్నారిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆ చిన్నారి అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అంత తక్కువ వయసున్న చిన్నారి అలా గుండె పోటు కారణంగా మరణించడంతో గ్రామంలో తీవ్ర విషాధ ఛాయలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే భారత్‌లో గుండెపోటు కేసులు పెరగడానికి తగినంత వ్యాయామం లేకపోవడమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. భారతీయులు సరైన వ్యాయామం చేయని కారణంగానే హార్ట్ ఎటాక్ కేసులు పెరుగుతున్నాయని చెబుతున్నారు. రోజులో కనీసం కొంతదూరమైనా నడవాలని సూచిస్తున్నారు. అలాగే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటూ మంచి ఆరోగ్యకరమైన భోజనం తీసుకుంటే గుండె పోటు సమస్యకు చెక్ పెట్టొచ్చని సూచిస్తున్నారు.

TIMES OF VARTHA (09-02-24f_times of varha main (13-2).qxd 2/9/2024 5:49 AM Page 8



# మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలకు ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధ్ ను జయప్రదం చేయాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ , ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం లు కోరారు. ఫిబ్రవరి 8 న తుంగతుర్తి లో పద్మశాలి భవన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ సర్కార్ 10 సంవత్సరాల పాలనలో ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని అప్పులకొంపకమాచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ తెచ్చి రైతుల భూముల్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్ర చేయగా రైతుల ప్రతిఘటనతో వెనక్కి తగ్గారని వారు తెలిపారు. ప్రపంచంలోని 125 దేశాల్లో భారత్ ఆకలిలో 11వ స్థానంలో ఉందని అయినా ఆత్మనిర్భార్ భారత్, మేకిన్ ఇండియా, ఈ ఆట రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, నేడు రామాలయ గుడి నిర్మాణం పేరుతో ప్రజల్ని వక్రమార్గం పట్టించే కుట్ర చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2014 స్వామినాథన్ కమిషన్ పేర్కొన్న దాని ప్రకారం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలని, విద్యుత్ రంగ ప్రవేటీకరణ నిలుపుదల చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే నిర్బంధించే విధానం మోడీ సర్కార్ అనుసరిస్తోందని వారు తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను బిజెపి అమలు చేస్తుందని లౌకిక విలువలకు సమాధి కడుతోందని వారు తెలిపారు. కేంద్ర బిజెపి సర్కార్ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలకు మతతత్వ ధోరణులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ను జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కడెం లింగయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు బొంకురి శ్యామ్ సుందర్,అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమల్ల సంజీవ్,పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి,పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, ఎ ఐ కె ఎం ఎస్ నాయకులు ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక వర్గ హక్కులకై సమ్మెను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:




దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక, కర్షక, రైతుల అనేక హక్కులను కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని, శ్రామిక వర్గ హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 16న నిర్వహించు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, కార్మిక చట్టాల రక్షణ కై దేశవ్యాప్తంగా సమ్మెను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. దేశ సంపదను అధానీ, అంబానీ లాంటి వారికి దోచిపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. అదేవిధంగా కార్మికులను కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా చేసి, వారి శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం శ్రామికుల హక్కులను కాలు రాస్తుందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్ వారికి అనుకూలంగా మార్పు చేసి, కార్మిక వర్గానికి పోరాడే హక్కును, సమ్మె హక్కును, కనీసం మాట్లాడే హక్కును సైతం లేకుండా విధి విధానాల రూపొందిస్తుందని ఆరోపించారు. శ్రామికులు దేశానికి వెన్నుముక్క లాంటివారని, వారితోనే దేశ పురోగతి సాధ్యమని తెలిపారు. అటువంటి కార్మికుల నడ్డి విరిచి, వారిని కార్పొరేటర్ శక్తులకు కట్టు బానిసలుగా చేసే విధంగా చట్టాల రూపొందిస్తుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కార్మిక వర్గ ప్రయోజనాలకై, సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 16న జరిగే దేశ సమ్మెలో కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పోరాడి సాధించుకున్న డిపెండెంట్ హక్కును గతంలో డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు గనులపై అధికారులు, కార్మిక సంఘం నాయకులు ఇచ్చేవారని, అటువంటి విధానాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికి కేవలం తమకు మాత్రమే పేరు రావాలని దురుద్దేశంతో అధికారిక వేదికలపై డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామేమి తక్కువ కాదని గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అనుసరిస్తూ, హైదరాబాద్ లో డిపెండెంట్ లకు నియామక పత్రాలు అందజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సుమారు 10-15 లక్షల రూపాయల సింగరేణి సొమ్మును ఖర్చు చేసి, కేవలం రాజకీయంగా పబ్బం గడపడానికే హైదరాబాద్ లో డిపెండెంట్ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలను స్వస్తి పలికి, పాత పద్ధతిలోనే డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ పై ఐటీ రియంబర్స్మెంట్ ను చెల్లించే ఉత్తర్వులను, అదేవిధంగా కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సహకారం చేస్తూ, ఆ ఉత్తర్వులను హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ పెట్టి, అందజేసి, పేరు గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకుడు గోపతి సత్యనారాయణ, నాయకులు పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కే ఓదేలు, కే కొమురయ్య, పారేపల్లి సంజీవ్, ఆంథోనీ దినేష్ లు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం


(మొదటిపేజీ తరువాయి)

సమర్పించిన తర్వాత ఆర్బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక విధాన సమావేశం ఇదే కావడం గమనార్హం. డిసెంబరులో వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం లేదా రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్ఠ స్థాయి 5.69 శాతంగా నమోదయ్యింది. పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలతో సహా వివిధ ఆహార పదార్థాల ధరలు పెరుగుదల ఇందుకు ప్రధాన కారణమయ్యింది. బ్యాంక్ నుంచి గృహరుణం సహా వివిధ రకాల లోన్‌లు తీసుకుని నెలనెలా ఇఎంఐ కడుతున్న రుణగ్రస్తులకు, కొత్తగా లోన్‌లు తీసుకోవాలని భావిస్తున్న వారి ఆశలపై ఆర్‌బీఐ నీళ్లు చల్లింది. గరిష్ట స్థాయిలో ఉన్న వడ్డీ రేట్లు దిగి వస్తాయోమే, ఇఎంఐ మొత్తం తగ్గుతుందేమోనని ఆశగా ఎదురు చూసిన ప్రజానీకానికి ఈసారి కూడా నిరాశ తప్పలేదు. అంతర్జాతీయంగా చూస్తే, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు కూడా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయకుండా, పాత రేట్లనే కొనసాగిస్తున్నాయి. అమెరికా సెంట్రల్ బ్యాంక్ యూఎస్ ఫెడ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి కీలక బ్యాంకులు కీలక రేట్ల మీద 'స్టేటస్ కో' కొనసాగిస్తు న్నాయి. ఆ ప్రభావం ఆర్‌బీఐ మీద కనిపించింది. ఈ నెల 6న ప్రారంభమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్, ఈ రోజు ముగిసింది. పారిశ్రామిక రంగానికి సంబంధించి గ్రామీణ డిమాండ్‌లో మెరుగుపడుతోందని, పట్టణాల్లో బలంగా ఉందని దాస్ చెప్పారు. తయారీ రంగంలో మంచి గణాంకాలు కనిపిస్తున్నాయని వివరించారు. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగున్నాయని, వృద్ధి రేటు అంచనాలను మించి నమోదవుతోందని శక్తికాంత దాస్ చెప్పారు. ఇదే ఒరవడి 2024-25 ఆర్థిక సంవత్సరం లోనూ కొనసాగుతుందని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో వృద్ధిరేటు 7 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం గురించి కూడా ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడారు. దేశంలో ఆహార పదార్థాల ధరల్లో తీవ్రమైన మార్పులు ఉన్నాయని చెప్పిన దాస్, ధరల్లో ఒడుదొడుకులు కోర్ ఇన్‌ఫ్లేషన్ మీద ప్రభావం చూపుతున్నాయని వివరించారు. దేశంలో చిల్లర ద్రవ్యోల్బణాన్ని 4 శాతం లోపునకు తీసుకురావాలన్న లక్ష్యానికి ఆర్‌బీఐ కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. దీనిని ఈ ఏడాది మరింత తగ్గించడంపై దృష్టి సారిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో, రిటైల్ ద్రవ్యోల్బణం రేటును 5.4 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇది 4.5 శాతానికి తగ్గుతుందని కేంద్ర బ్యాంక్ లెక్కగట్టింది. దేశంలో జరుగుతున్న మొత్తం చెల్లింపుల్లో డిజిటల్ చెల్లింపుల వాటా క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంచడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు దాస్ చెప్పారు. రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆఫ్‌లైన్‌లోనూ పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక కార్యకలాపాల్లోని జోరు 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతుంది.పట్టణాల్లో వినిమయం బలంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గిరాకీ పుంజుకుంటోంది. 2024-25కు జీడీపీ వృద్ధిరేటు 7 శాతంగా అంచనా. భారత విదేశీ మారక నిల్వలు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇకపై అన్ని రిటైల్, ఎంఎస్ఎంఈ రుణాలకు 'కీ ఫ్యాక్ట్ స్టేట్‌మెంట్' తప్పనిసరి. దీన్ని అమలు చేసేందుకు బ్యాంకులకు కొంత గడువు ఇవ్వనున్నారు. డిజిటల్ చెల్లింపుల భద్రతను మరింత పెంపొందించడానికి, అటువంటి లావాదేవీల ప్రామాణీకరణ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురావాలని ప్రతిపాదన ఉంది. ఆఫ్‌లైన్‌లోనూ రిటైల్ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పనిచేసేలా చర్యలు తీసుకోనున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు

## జుబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వల్లాల నవీన్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



ప్రస్తుతం సమాజంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కానికి కృషి చేస్తున్న డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అభినందించ దగినదని జుబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. మంగళవారం యూసఫ్ గూడ చెక్ పోస్ట్ వద్ద గల మహమూద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన డి జె ఎఫ్ జాతీయ సమావేశానికి విశిష్ట అతిథి గా విచ్చేసిన ఆయన జర్నలిస్టుల సమస్యలు, ప్రస్తుత పరిస్థితలలో జర్నలిజం తీరు తెన్నుల మీద ఆయన ప్రసంగించారు. చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాల్సి ఉందని వారు అన్నారు. జీత భత్యాలు లేని చాలా మంది నిజాయితీ గల జర్నలిస్టులు ఉన్నారని వారికి నా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు వారికి కావాల్సిన కనీస హక్కులు తదితర విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి డిజెఎఫ్ కు సహకరిస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# యూపీఏ వైఫల్యాలపై "శ్వేతపత్రం"..

## పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ:** అధికార బీజేపీ, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తోంది. ఇప్పటికే లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోడీ కాంగ్రెస్ తీరుపై సంచలన విమర్శలు చేశారు. తాజాగా గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భారత ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం ప్రవేశపెట్టారు. యూపీఏ ప్రభుత్వం, ఎన్డీయే ప్రభుత్వ పనితీరును పోల్చారు. 2004లో ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థ వారసత్వంగా యూపీఏ ప్రభుత్వానికి వచ్చిందని, 2014లో తాము అధికారం చేపట్టిన తర్వాత ఎదురైన సంక్షోభాలను డాక్యుమెంట్‌లో ఆమె ప్రస్తావించారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దుర్భలమైన స్థితిలో ఉందని, ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, ఆర్థిక దుర్వినియోగం, ఆర్థిక క్రమశిక్షణారాహిత్యం ఉందని, ఇది సంక్షోభ పరిస్థితి అని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వేసిన బలమైన ఆర్థిక పునాదులను, సంస్కరణల వేగాన్ని వినియోగించుకోవడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ విఫలమైందని, దశాబ్ద కాలాన్ని ఉపయోగించుకోలేదని ఆరోపించింది. యూపీఏ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం ఉందని, ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ని చింపివేయడం సిగ్గుచేటని శ్వేతపత్రం ఆరోపించింది. యూపీఏ అధికారం చేపట్టినప్పుడు భారత్ వృద్ధి రేటు 8 శాతం ఉందని, 1991 ఆర్థిక సంస్కరణల క్రెడిట్ తీసుకోవడంలో విఫలమైన యూపీఏ నాయకత్వం, 2004లో వాటిని పూర్తిగా విడిచిపెట్టిందని శ్వేతపత్రంలో బీజేపీ ఆరోపించింది. యూపీఏ ప్రభుత్వ హయాంలో రెండంకెల ద్రవ్యోల్బణం, ప్రభుత్వ ఆర్థిక నిర్వహణా లోపాలను, విదేశీ మారకద్రవ్య సంక్షోభాలతో పాటు ఇతర వైఫల్యాలను శ్వేతపత్రం హైలెట్ చేసింది. 2004-2014 మధ్య సగటు వార్షిక ద్రవ్యోల్బణం రేటు దాదాపు 8.2% అని శ్వేతపత్రం పేర్కొంది, అధిక ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ఏమీ చేయలేదని ఆరోపించింది. యూపీఏ హయాంలో కామన్వెల్త్, 2జీ కుంభకోణాలను కలిగి ఉందని, ఎన్డీయే ప్రభుత్వం 4 జీ ద్వారా ప్రజలు విస్తృత కవరేజీ అందిస్తోందని, జీ20 వంటి సమావేశాలను అత్యుత్తమంగా నిర్వహించినట్లు స్వేతపత్రంలతో పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెప్పింది. ఇండియా వద్ద రికార్డు స్థాయిలో 620 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని తెలిపింది.

# పెద్దల కోసమే పేదల ఇండ్ల కూల్చివేత

## డాక్టర్ జిలకర శ్రీనివాస్

## దీక్షలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాలు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




జంటనగరాలలో పెద్దల కోసమే పేదల ఇండ్లను కూల్చివేస్తున్నారని విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర్ శ్రీనివాస్ అన్నారు. గత పదిరోజులగా న్యాయపోరాటం చెస్తూ దీక్ష చెస్తున్న స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల దీక్షకు వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో 300 మురికి వాడలను అక్రమమని కూల్చివేతకు కుట్ర పన్నుతున్నారన్నారు. కూల్చివేతలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం చేసి బస్తీలను కాపాడుకుందామన్నారు. దశల వారిగా ఉద్యమం చెపడుతామని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. నిరాశ్రాయ శ్రామిక సంఘటన సంస్థ మధ్యాహ్న భోజనాన్ని అందజేసింది. వారు దీక్ష శిబిరంలో బోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరావసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మాల విద్యావంతుల వేదిక రాష్ర అధ్యక్షుడు డాక్టర్ బాబు రావు, విసికె పార్టి నాయకులు మచ్చ దేవెందర్, ఆనంద్, శ్యామ్, డిబిఎఫ్ నాయకులు పులి నవిన్ కుమార్, కవిత, రామంజి, భాదితులు క్రిష్ణ, అనంద్, వసంత్, బాగ్య, సువర్ణ, ఇందు, పూజ తదితరులు పాల్గొన్నారు.

# కవితను పూలే ఇప్పుడు గుర్తుకు వచ్చాడా?

## మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**హైదరాబాద్:** అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు బడుగులు, బలహీనులు, దళితులు గుర్తుకు రాలేదన్నారు మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవితను పూలే ఇప్పుడు గుర్తుకు వచ్చాడా? బీసీలను ఇన్నిరోజులు ఎందుకు పట్టించుకోలేదన్నారు. కవితను ఒక విషయంపై ప్రశ్నిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు. మనకు ఒక ఎంపీ సీటు వస్తుంది అని ఫామ్ హౌజ్ కి వెళ్లి మీ నాన్నకు చెప్పు అని ఆయన అన్నారు. శంకరమ్మకు రాజ్యసభ సీటు ఇవ్వమని అడగండని ఆయన అన్నారు. సీట్లు ఎవరెవరికి అమ్ముకున్నారో అందరికీ తెలుసునని, మీ నాన్న ఆరోగ్యం ఎలాగూ బాగోలేదు కదా.. కాబట్టి ఫ్లోర్ లీడర్ గా సీనియర్ అయిన, దళితుడు అయిన కడియం కు ఇవ్వండని రఘునందన్ రావు అన్నారు. మీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలాగూ రాజ్యాలు విస్తరించుకునే పనిలో ఉన్నాడని, ఆయనకు సినిమా వాళ్ళతో పనులుంటాయన్నారు.

# హైదరాబాద్‌లో ఎన్ఐఎ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు దీపక్‌ను కూకట్‌పల్లిలో పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద దొరికిన సమాచారం ఆధారంగా వేణు నివాసంలో సోదాలు చేసినట్లు సమాచారం. గతంలోనూ వీరి ఇళ్లల్లో ఎన్ఐఏ అధికారులు దాడులు నిర్వహించారు. పత్రికా ప్రకటన ద్వారా పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. మరోవైపు, గురువారం ఉదయం 5 గంటలకు ఎన్ఐఏ అధికారులు తమ ఇంటికి వచ్చారని జర్నలిస్ట్ వేణు తెలిపారు. సెర్చ్ వారెంట్‌తో వచ్చామని వారు చెప్పినట్లు వివరించారు. 2013లో నయీమ్ బెదిరింపుల లేఖ పుస్తకాలు రాశానని.. ఆ పుస్తకాలను తీసుకెళ్లారని చెప్పారు. తన మొబైల్ సీజ్ చేశారని అన్నారు. ఎన్ఐఏ గతంలో అరెస్ట్ చేసిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు దీప్ కు, తనకు సంబంధం ఉందని కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కేసుపై గత ప్రభుత్వంలోని సీఎంకు లేఖ రాశానని పేర్కొన్నారు. తాను రాసిన ఉత్తరం పత్రికల్లో ప్రచారం అయ్యిందని వెల్లడించారు. దేశంలో ఎన్ఐఏ ఉపా చట్టం ద్వారా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరామని, జనవరి 3న తనపై పెట్టిన కేసును ఎన్ఐఏ టేకప్ చేసుకుందని వివరించారు. ఈ కేసులో తన పేరును ఏ - 22గా చేర్చారని.. తాను ఓ మాస పత్రికను నడుపుతున్నానని చెప్పారు. తాను 'విరసం'లో ప్రస్తుతం లేనని స్పష్టం చేశారు.

# ఉభయసభలు నేటికి వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుంది. శాసనసభ కార్యకలాపాల సలహాకమిటీ బీఏసీ సమావేశమై సభను ఎన్ని రోజులు నడపాలనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది.. ఆర్థిక శాఖను నిర్వహించే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫిబ్రవరి 10న బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అనంతరం బడ్జెపై సాధారణ చర్చ జరగనుంది. సమావేశాలు సుమారు 7-10 రోజుల వరకు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. బడ్జెట్‌కు ఆమోదం తరవాత వాయిదా పడుతుంది. ఇకపోతే ఆనవాయితీ ప్రకారం కాంగ్రెస్ సభ్యులు సిఎం రేవంత్ సహా అంతా కండువాలు కప్పుకుని వచ్చారు. బిఆర్ఎస్ సభ్యులు గులాబీ కండువాలతో వచ్చారు.

# చంద్రబాబు సలహా మేరకు రేవంత్ నిర్ణయాలు

(మొదటిపేజీ తరువాయి)

దుర్భాషలాడారని గుర్తుచేశారు. టీఎస్‌పీఎస్సీలో ఆంధ్రా వ్యక్తిని సభ్యుడిగా నియమించారని ఆరోపించారు. రాజకీయ నేపథ్యం ఉన్న పాల్వాయి రజనిని మెంబర్‌గా ఎలా నియమిస్తారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ఆంధ్రా వ్యక్తిని ఎలా నియమించారని ప్రశ్నించారు. వాళ్లు తెలంగాణ యువతకు ఏం న్యాయం చేస్తారని అడిగారు. రాజకీయాలకు సంబంధమున్న వారిని కమిషన్ సభ్యులుగా నియమించ బోమని సీఎం అన్నారన్నారు. విద్యుత్తు సంస్థలో ఆంధ్రా అధికారుల పెత్తనమేంటని అంటూ..ముగ్గురు ఆంధ్రా అధికారులను డైరెక్టర్లుగా నియమించారని, వారు తెలంగాణ ప్రయోజనాలు ఎందుకు కాపాడుతారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటుకు నోటు కేసును వాదించిన న్యాయవాదులను సీఎం అందలమెక్కించారన్నారు. సింగరేణి ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని మండిపడ్డారు. డిసెంబరు లోగా 2 లక్షల ఉద్యోగాలిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 60 ఉద్యోగాలనే నోటిఫై చేసిందని కవిత పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ అబద్దాలను వదలడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్ర గీతం గురించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సీఎం రేవంత్ ఒక్కసారి కూడా చెయ్యెత్తి జై తెలంగాణ అనలేదని విమర్శించారు. సింగరేణి ఉద్యోగ మేళా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యల నేపథ్యంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం తనలా ఉందని సీఎం అంటున్నారని, తానూ తెలంగాణ ఆడబిడ్డనే కదా అని ప్రశ్నించారు. అయినా తెలంగాణ తల్లి విగ్రహం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం ఏంటన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు మొదలయ్యాయని చెప్పారు. చంద్రబాబు డైరక్షన్‌లో తెలంగాణ ప్రభుత్వం నడుస్తున్నట్లుందని ఆరోపించారు. అర్హత లేని వ్యక్తులను సలహాదారులుగా నియమించారని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీకి ఏపీ అడ్వైజర్ ఎందుకని ప్రశ్నించారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. జీఎం స్థాయిలో చేయాల్సిన పనిని సీఎం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా 400 ఉద్యోగాలు ఇచ్చినట్లు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారని వెల్లడించారు.

# ఆరుగ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

దీంతో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారని ప్రశంసించారు. యువకుల బలిదానాలతోనే తెలంగాణ ఏర్పాటైందని గుర్తు చేశారు. ప్రజాకాంక్షలు నెరవేరేలా ఈ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ప్రజాభవన్‌లో ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజలకు అనుమతి లభించిందని, తెలంగాణ ఏర్పాటులో కలిసి వచ్చిన పార్టీలు, వ్యక్తులకు తెలంగాణ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలంలో అమలు చేస్తామని, ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 15 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. పాలమూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, టిఎస్‌పిఎస్‌సి ద్వారా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేవంత్ ప్రభుత్వం కొత్త ఎంఎస్ఎంఇ విధానం ప్రకటించిందని, దావోస్ సమావేశంలో రూ.40 వేల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని వెల్లడించారు. తెలంగాణ ఇచ్చిన అప్పటి మన్మోహన్ సింగ్ సర్కారుకు ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతోందని, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ అగ్రనేత, యుపిఎ వైఎస్ చైర్మన్ సోనియాగాంధీ పోషించిన చారిత్రక పాత్రను ప్రభుత్వం స్మరించుకుంటోందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
09-02-2024


# డిజెఎఫ్ కి అండగా ఉంటాం

## జర్నలిస్టులు అందరికీ హెల్త్ కార్డులు ఇస్తాం

## విరించి హాస్పిటల్ అధినేత్రి, ముద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు సంఘ సంస్కర్త మాధవీలత

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టులకు విరించి హాస్పిటల్ నుండి హెల్త్ కార్డులు ఇస్తామని, లోపా ముద్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు సంఘ సంస్కర్త మాధవిలత సభా ముఖంగా ప్రకటించారు. ప్రకటించటమే కాదు హెల్త్ కార్డ్ నమూనాను డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి అందచేశారు. ఈ హెల్త్ కార్డ్ ఉన్న వారికి విరించి హాస్పిటల్ లో ఒ.పి.ఉచితం అని, అలాగే ఇతర పరీక్షలు, అన్నిరకాల ఆసుపత్రి సేవలలో డైరెక్ట్ గా 25 నుండి 35 శాతం రాయితీ ఉంటుందని ఆమె తెలియచేసారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు సైతం ఫ్యామిలీ కార్డ్ ని సైతం ఇవ్వటం జరుగుతుందని ఆమె తెలియ చేశారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా ఉండాలని వారికి తగిన ప్రోత్సాహకాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె ఉద్ఘాటించారు. డిజెఎఫ్ ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని ఇంత దిగ్విజియంగా నడపటం నాకు చాలా ముచ్చట వేసిందని అన్నారు. ఇన్ని వేలమంది జర్నలిస్టులను ఒకే ప్రాంగణం లో చూడటం ఇదే ప్రథమమని దీనికి కారణమైన సంఘ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ని అలాగే జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ కి, రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ ఇతర సభ్యులను వారు అభినందించారు. జర్నలిస్టుల హక్కుల సాధనే కాదు సంఘంలో జర్నలిస్టుల విలువ పెంచేందుకు కృషి చేస్తున్న ఈ డిజెఎఫ్ కు అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. తాను ప్రత్యక్ష రాజకీయాలలో విజయం సాధించిన తర్వాత ప్రభుత్వం నుండి తప్పనిసరిగా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఆమె వాగ్దానం చేశారు.

# మోడీ బిసి కాదు..ఓసికి చెందిన వ్యక్తి

## అందుకే కులగణను వ్యతిరేకిస్తున్నారు

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ

## తిప్పికొట్టిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: ప్రధాని మోదీ ఓబిసికి చెందిన వ్యక్తి కాదని మోడీని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానిం చారు. అయితే రాహుల్ చేసిన వ్యాఖ్యల ను కేంద్రప్రభుత్వం తోసిపుచ్చింది. 'రాహు ల్ ప్రకటనపై వాస్తవాలు' అంటూ మోదీ జన్మించిన కులం గురించి స్పష్టత ఇచ్చింది. ప్రధాని మోదీ ఘాంచీ కులానికి చెందిన కుటుంబంలో జన్మించారని, 2000 సంవత్సరంలో గుజరాత్‌లో అధికారంలో ఉన్న భాజపా ఆ కులాన్ని ఓబీసీ విభాగంలో చేర్చిందని వివరించారు. గుజరాత్‌లో ఒక సర్వే అనంతరం మండల్ కమిషన్ కింద ఓబీసీ జాబితాను తయారుచేసింది. అందులో ఘాంచీ కులం పేరు కూడా ఉంది. దీనిని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు జులై 25, 1994లో నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు మోదీ స్వరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఆ తర్వాత ఏప్రిల్ 4, 2000లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా దానిని ఓబీసీ జాబితాలోకి చేర్చారు. ఈ రెండు ప్రకటనలు ఇచ్చిన సమయంలో మోదీ అధికారంలో లేరు' అని కేంద్రం వెల్లడించింది. ఎన్నికల సమయంలో మాత్రమే మోదీకి తాను ఓబీసీననే విషయం గుర్తుకువస్తుందని కొద్దిరోజుల క్రితం రాహుల్ విమర్శించిన సంగతి తెలిసిందే. లేకపోతే కులగణన కోరిన ప్రతిసారీ దేశంలో ఉన్నది ధనిక, పేద అనే రెండు కులాలు మాత్రమే అని చెప్తారన్నారు. రాహుల్ వ్యాఖ్యలను ఉద్దేశించి బుధవారం పార్లమెంట్‌లో మోదీ స్పందించారు. 'దళితులు, ఆదివాసీలు, వెనకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం' అని వెల్లడించారు. అయితే మోడీ తన కులం విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒడిశాలోని ఝూర్సుగూడలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఆయన మాట్లాడుతూ.. మోదీ ఓబీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని.. జనరల్ కేటగిరీకి చెందిన వారని ఆరోపించారు. ఆయన తన కులం గురించి అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. 'మోదీ ఓబీసీ కాదు. గుజరాత్‌లోని తెలీ కులంలో జన్మించారు. 2000 సంవత్సరంలో ఆయన కులాన్ని ఓబీసీల్లోకి మార్చారు. అగ్రవర్ణ కులాల్లో జన్మించినందుకే ఆయన కులగణనకు వెనకాడుతు న్నారు' అని రాహుల్ అన్నారు. ఆయన చేపట్టిన న్యాయ్ యాత్ర గురువారం ఒడిశా నుంచి ఛత్తీస్ గఢ్‌లోకి ప్రవేశించనుంది. కాంగ్రెస్ పార్టీ నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఛత్తీస్ గఢ్‌లో అధికారం కోల్పోయింది. ఆ తరువాత రాష్ట్రంలో రాహుల్ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14న మణిపుర్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఫిబ్రవరి 11న రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 14న బలరాంపూర్ నుంచి జార్ఖండ్‌లో రాహుల్ అడుగుపెట్ట నున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆయన ఈ యాత్ర చేపట్టారు.

# వీధికుక్కల దాడిలో వృద్ధురాలు మృతి

కామారెడ్డి,ఫిబ్రవరి8 : వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. ఈ విషాదకర సంఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చపేట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన ముస్తాబాద్ రామవ్వ (75) బుధవారం రాత్రి తన ఇంటి ముందు కూర్చుని ఉంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. అయితే ఒక్కసారిగా ఆమెపైకి దూసుకొచ్చిన వీధికుక్కల గుంపు దాడి చేసింది. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన రామవ్వను తొలుత కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించి ఆమె మార్గమధ్యలోనే మృతి చెందారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

## జనసమితి వ్యవస్థాపకులు, తెలంగాణా సాధకుడు, శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ కోదండరాం

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



విద్య, వైద్యం వంటి కనీస అవసరాలు లేక జర్నలిస్టులు అనేక అవస్థలు పడుతున్నారని జనసమితి వ్యవస్థాపకులు, తెలంగాణా సాధకుడు, శాసనమండలి సభ్యులుగా ఇటీవలే నామినేట్ అయిన కోదండరాం అన్నారు. డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) జాతీయ మహాసభ కు ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన జర్నలిస్టుల సమస్యలపై స్పందించారు. జర్నలిస్టులపై ప్రభుత్వాలు సానుకూలంగా ఉండాలన్నారు. వారికి విద్య, వైద్యం తో పాటు వారికి నివాస యోగ్యమైన స్థలాల కేటాయింపులు జరగాల్సి ఉందన్నారు. కార్పోరేట్ విద్యాలయాలలో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పటికే అమలులో ఉన్నదని, కానీ అదికూడా సరిగా అమలు కావటం లేదన్న విష యాలు నా దృష్టికి వచ్చాయని, వాటి ప్రామాణికతల లో కూడా మరింత వెసులుబాటు కలిగేలా ప్రయత్నం చేయాలన్నారు. ఎక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఉచితం గా వైద్య సేవలు అందేలా కృషి చేద్దామన్నారు. ఈ మేర కు తగిన ప్రతిపాదనను తన వద్దకు తీసుకు వస్తే సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో సానుకూలంగా ఉందని, త్వరిత గతిన జర్నలిస్టులకు మంచి జరుగుతున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్త పరచారు.

# హామీల అమలుపై ప్రస్తావన ఏదీ

- స్పష్టత లేకుండా గవర్నర్ ప్రసంగం
- పంటలకు బోనస్,రుణమాఫీపై దాటవేత
- మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు



హైదరాబాద్,ఫిబ్రవరి8 : హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేకపోయి ందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లా డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్ప టి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతు లకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రా మాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇచ్చే విషయాన్నీ ప్రస్తావించ లేదన్నారు. గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్ట దిగజార్చిందన్నారు. ప్రజావాణి తుస్సుమన్నదని విమర్శించారు. ప్రజావాణిలో రోజూ సీఎం స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తా మన్నారు. మొదటి రోజు తరువాత సీఎం మొహం చాటేశారని విమర్శించారు. ప్రజావాణికి రోజుకొక మంత్రి వెళ్తా ర న్నారు.. అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్లు దరఖాస్తులు తీసుకునేవారని వెల్ల డించారు. ప్రజావాణి గురించి గర్నవర్‌తో అర్ధసత్యాలు చెప్పిం చారన్నారు. ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మూడు చెప్పి ఒక గ్యారంటీ అమలు చేశామని చెబుతారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే గవర్నర్ ప్రసంగంలో చెప్పిం చలేదన్నారు. నిర్దిష్ట సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే ప్రమా ణ స్వీ కారాన్ని ముందుకు జరిపి.. హామీల అమలును వాయిదా వేశా రని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టు కోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తయ్యాయ, ఇంకా 40 రోజులే ఉన్నాయని గుర్తుచేశారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుంది.. అప్పటివరకు సాగదీసి హామీల అమలు వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు గురించి గవర్నర్ ప్రసంగంలో ఉండేదన్నారు. రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల వరకు కరెంట్ గురించి మాత్రమే ప్రస్తావిం చారని, మిగతా హామీలు వచ్చే ఏడాదిలో చేయలేమని అని చెప్పకనే చెప్పారని వెల్లడించారు. వంద రోజుల్లో అమలు చేయ లేమని చేతులెత్తేశారని విమర్శించారు. రూ.15 వేల రైతుభరోసా ఇస్తామన్నారు, 10 వేల రైతుబంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వచ్చే యాసంగి పంటకు అయినా బోనస్ ఇస్తామని చెబుతారని ఎదురు చూశాం.. కానీ నిరాశ ఎదురైందన్నారు. రూ. 40 వేల కోట్ల పెట్టుబడిపై వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి పవర్ ఎలాంట్ ఊసేలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన బీఆర్ ఎస్ ప్రభుత్వమే ప్రారంభించిందని చెప్పారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తారన్నారు.. కానీ 7వ తేదీ వచ్చినా జీతాలు పడలేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దారుణం. రెండు, మూడు నెలల నుంచి వారికి జీతాలు లేవన్నారు.

# కాంగ్రెస్ ప్రచారంలా గవర్నర్ ప్రసంగం: మధుసూధనాచారి

హైదరాబాద్,ఫిబ్రవరి8 : ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లాగా ఉందని మాజీ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసుదనాచారి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగంలోతెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రస్తావనే లేదన్నారు. కేఈఆర్ఎంబీ విషయంలో దక్షిణ తెలంగాణ ప్రజలు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.

కేఈఆర్ఎంబీ ప్రస్తావన గవర్నర్ ప్రసంగంలో లేకపోవడం విచారకరమన్నారు. అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలోనే దేశంలో ఉన్నత స్థాయిలో కేసీఆర్ నిలిపారని పేర్కొన్నారు. అప్పులు తేకుండా మీరు అభివృద్ధి చేయగలరా? కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు జరిగే విధంగా రాజీ లేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఆటోలో అసెంబ్లీకి వచ్చిన పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి8 : తెలంగాణ అసెంబ్లీకి ఆటోలో వచ్చి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపణలు చేశారు. ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకొని, ఆటోలు కాలబెట్టుకోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల రూపాయల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. వీధిన పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు.

# ప్రతిపక్షనేతకు ఇచ్చే గౌరవం ఇదేనా



- ఇంత చిన్న గది ఎలా కేటాయిస్తారు
- స్పీకర్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

హైదరాబాద్,ఫిబ్రవరి8 : అసెంబ్లీలో ఎల్‌వోపీ కార్యాలయం మార్పుపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు చిన్న ఛాంబర్ ఇవ్వడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ అంశంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి చెందిన 39 ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి స్పీకర్‌ను కలిశామని.. అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు చిన్న ఛాంబర్ ఇవ్వడం అవమానించడమే అని అన్నారు. స్పీకర్ కావాలని అడగడంతో ఎల్‌వోపీ ఇచ్చాం. స్పీకర్ మీద గౌరవంతో ఇవ్వడం జరిగింది. మా ఎల్‌వోపీకి అంతే పెద్ద ఛాంబర్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ చిన్న గదిని కేటాయించారు అది కరెక్ట్ కాదు. ఇప్పటి వరకు వాడుతున్న ఎల్‌వోపీ రూమ్‌ను మీ సౌకర్యం కోసం ఇవ్వడానికి ఒప్పుకున్నారు కేసీఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఐదుగురు ఉన్నప్పుడు కూడా మేము ఎల్‌వోపీ రూమ్ ఇచ్చాం. పెద్ద ఛాంబర్ కేటాయించాలని స్పీకర్‌ను కోరామని తెలిపారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన దగ్గర ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. సంగారెడ్డి లో చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే అనే విషయం మర్చిపోతున్నారన్నారు. సంగారెడ్డిలో ఓడిపోయిన ఎమ్మెల్యే భార్యకు ప్రోటోకాల్ ఇస్తున్నారని మండిపడ్డారు. స్థానిక ఆర్డీవో కూడా అలానే చేస్తున్నారన్నారు. దీంతో ఆర్డీవోపై ఫిర్యాదు చేశామని చెప్పారు. ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు పోలీస్ ఎస్కార్ట్ వెహికల్ ఇస్తున్నారన్నారు. దీనిపై డీజీపీ ఆలోచించాలని కోరారు. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి, ముఖ్యమంత్రులు, వస్తారు పోతారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా గెలవని జగ్గారెడ్డి.. మా ఎమ్మెల్యేలనే తీసుకెళ్తారా? అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలను తీసుకెళ్లేంత మొగోళ్లు కాంగ్రెస్ లో లేరు అని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి తమకేం అవసరం ఉందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే అంతర్యుద్ధం తప్పదని హెచ్చరించారు. అలవిగానీ హామీలు ఇచ్చి తమపై నెపం నెడుతున్నారని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066

## అనసూయ సినిమా అరి కి డిమాండ్



సినిమాలో కంటెంట్ ఉంటే చాలు.. అది తక్కువ బడ్జెట్ చిత్రమైనా కూడా దానిని రీమేక్ చేయడానికి ఇతర భాషల స్టార్లు ముందుకు వస్తారు. ప్రస్తుతం అనసూయ లీడ్ రోల్‌లో నటిస్తున్న మూవీకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది. యాంకర్ నుండి యాక్టర్‌గా మారిన అనసూయ చేతిలో పలు సినిమాలు ఉండగా.. అందులో 'అరి' కూడా ఒకటి. ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే కోలీవుడ్, బాలీవుడ్ నుండి దీని రీమేక్ కోసం పోటీ మొదలయ్యిందని వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే దీని రీమేక్ రైట్స్ కోసం ఒక బాలీవుడ్ స్టార్ లైన్‌లో ఉండగా.. తాజాగా ఒక కోలీవుడ్ హీరో కూడా ఇందులో యాడ్ అయ్యాడని సమాచారం. ద్రుచులు, అరిషడ్వర్గాలు అనే కొత్త రకం కాన్సెప్ట్‌తో 'అరి' తెరకెక్కింది. ఈ సినిమాలో వినోద్ వర్మ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. మనుషుల్లో ఉండే లోతైన కోరికలను తీర్చే పాత్రలో వినోద్ వర్మ కనిపించనున్నాడు. ఇక కోరికలు తీరాలి అనుకునేవారు ఒక్కొక్కరుగా వచ్చి తనకు చెప్పుకుంటారు. అదే సమయంలో వారందరి చేత నేరాలకు పాల్పడేలా చేస్తాడు వినోద్ వర్మ. ఆ తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎలా మలుపులు తిరుగుతాయి అనేది మిగిలిన కథ. అలా కోరిక తీరడం కోసం తన వద్దకు వచ్చే ఒక పాత్రలో అనసూయ భరద్వాజ్ కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్ విడుదల అవ్వగా.. మూవీ రిలీజ్‌కు మాత్రం సమయం పడుతుంది. ఇంతలోనే 'అరి' రీమేక్ గురించి టాలీవుడ్‌లో చర్చలు మొదలయ్యాయి.

## మార్పు తీసుకొచ్చే నాయకుడికి మద్దతు

### విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఉపాసన



తన పనులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండే మెగా కోడలు ఉపాసన సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటారు. తన యాక్టివిటీస్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాలతోపాటు రాజకీయం గురించి కూడా మాట్లాడారు. తాను మాత్రం రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. మార్పు తీసుకువచ్చే నాయకుడికి మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. తమిళనాడులో విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై ఆమె స్పందించారు. 'సినీ పరిశ్రమకు చెందిన చాలా మంది రాజకీయాల్లో రాణించారు. ముఖ్యమంత్రులుగా సేవలందించారు. విజయ్ నటుడిగా ఎంతో మంది హృదయాలను గెలుచుకున్నారు. ఆయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. ఇప్పుడు ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారంటే అది గొప్ప విషయం. సమాజంలో మార్పు రావాలని కోరుకునే లీడర్ ఎవరైనా సపోర్ట్ చేయాలనేది నా అభిప్రాయం. ఒకవేళ అలాంటి వాళ్లకు సపోర్ట్ చేయకపోయినా.. వెనక్కి మాత్రం లాగకూడదు. విజయ్ గొప్ప రాజకీయనాయకుడు అవుతారని భావిస్తున్నానని అన్నారు. అయితే ఇప్పటి దాకా ఉపాసన తన చిన్న మావయ్య పవన్ కల్యాణ్, జనసేన పార్టీ గురించి ఎక్కడా మాట్లాడలేదు. కానీ ఇప్పుడు విజయ్ రాజకీయరంగ ప్రవేశం గురించి మాట్లాడటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆమె మాటల్ని దాన్ని బట్టి చూస్తే పవన్ కళ్యాణ్ కు కూడా సపోర్ట్‌గా నిలిచే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. సినిమాల గురించి చెబుతూ 'నేను తెలుగు, తమిళ సినిమాలను సబ్ టైటిల్స్‌తో చూస్తాను. ఈ మధ్య అలా చాలా చిత్రాలను చూసి ఎంజాయ్ చేశా. ఈ ఏడాది రానున్న 'గేమ్ ఛేంజర్', 'ఇండియన్ 2' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. 'గేమ్ ఛేంజర్' షూటింగ్ సమయంలోనే మాకు పాప పుట్టింది. అందుకే ఆ చిత్రం మాకు ప్రత్యేకం. చరణ్ నటించిన 'ఆర్ఆర్ఆర్'కు ఆస్కార్ వచ్చిన తర్వాత గేమ్ ఛేంజర్ షూటింగ్‌కి వెళితే.. అక్కడ అందరూ నాటునాటు స్టెప్ వేసి అలరించారు. అది చూసి చాలా ఆనందమేసిందని తెలిపారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా కథానాయిక.

## ఖచ్చితత్వం పాటిస్తున్న నిర్మాతలు

### ఖర్చులు తడిసిమోపెడయితే సినిమాలకు ఫుల్‌స్టాప్

అక్కడ ఉన్నది స్టార్ హీరో అయినా.. మీడియం రేంజ్ హీరో అయినా.. ఎవరైనా కూడా తమకు వర్కౌట్ కాదు అంటే నిర్మొహమాటంగా సినిమాలను ఆపేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ట్రెండ్ తెలుగు ఇండస్ట్రీలో ఎక్కువగా కనిపిస్తోంది. సాయి ధరమ్ తేజ్, సంపత్ నంది కాంబినేషన్‌లో రావాల్సిన గాంజా శంకర్ సినిమాను ఆదిలోనే ఆపేశారు సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్. దీనికి కారణం ఆ సినిమా బ్జడెట్ ఇష్యూస్ అని తెలుస్తోంది. సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం దాదాపు 15 కోట్ల రెమ్యూనరేషన్ అడిగినట్టు తెలుస్తుంది. అలాగే ఫైనల్ బ్జడెట్ పేపర్ మీదే 60 కోట్ల వరకు పెరగడంతో.. నిర్మాతలు ముందుగానే జాగ్రత్త పడి ఆపేసినట్టు తెలుస్తోంది. లాంటి విషయమే గోపీచంద్ మలినేని, రవితేజ సినిమాకు కూడా జరిగింది. 3 హిట్స్ ఇచ్చిన కాంబినేషన్ అయినా కూడా బ్జడెట్ వర్కవుట్ కాకపోవడంతో.. ఈ సినిమాను పూజా కార్యక్రమాలతోనే ఆపేశారు మైత్రి మూవీ మేకర్స్. ఇదే సినిమాను అజిత్ హీరోగా లాన్ చేస్తున్నాడు గోపీచంద్. ఇక నాని, తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి కాంబినేషన్ లో రావాల్సిన సినిమాను కూడా నిర్మాత శ్రీనివాసా చిట్టూరి బ్జడెట్ కారణంగానే ఆపేశాడు. ఈ సినిమాకు 100 కోట్లు అవుతుందని దర్శకుడు చెప్పడంతో.. నాని మీద అది వర్కౌట్ అవ్వదని వెనక్కి తగ్గాడు నిర్మాత. కేవలం ఇవి మాత్రమే కాదు.. ఇంకా చాలా సినిమాలు బయటికి రాకుండా ఆగిపోవడానికి కారణం బడ్జెట్ మాత్రమే.

# అఖండ-2 నిర్మాతగా అల్లు ?






'అఖండ' విజయం తర్వాత ఈ సినిమాకు బోయపాటి సీక్వెల్ ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే 'అఖండ 2' సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇంతకీ ఆ వార్త ఏంటి అంటే.. బోయపాటి త్వరలోనే బాలకృష్ణతో 'అఖండ 2' ఎ÷-లాన్ చేస్తున్నట్లు ఈ సినిమాకు అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల రాజకీయ ప్రచారానికి విరామం తీసుకోనున్నారు బాలకృష్ణ. ఇక ఎన్నికల అనంతరం బాలయ్య 'అఖండ 2' షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉ ంది.టాలీవుడ్ మాస్ కమర్షియల్ మాస్ బ్లాక్‌బస్టర్స్ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌లు త్వరలో ఓ సినిమాకు చేతులు కలపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇంతకుముందు సరైనోడు సినిమా రాగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుంగా అల్లు అర్జున్‌కు మాస్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. ఇక 2016 తర్వాత అల్లు అరవింద్, బోయపాటి చేతులు కలుపుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొదట అల్లు అర్జున్‌తో ఈ సినిమా ఉ ండబోతుందని అందరూ అందరూ అనుకున్నారు. కానీ అనుహ్యాంగా ఈ ప్రాజెక్ట్‌లోకి బాలకృష్ణ వచ్చి చేరాడు.

## డబ్బు కోసం పెళ్లిపేరుతో మోసం

# మహిళా నిర్మాతపై కేసు నమోదు

డబ్బు కోసం పెళ్లి పేరుతో మోసం చేయడంతోపాటు వేధింపులకు పాల్పడుతున్న మహిళా నిర్మాతపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. గతంలో జరిగిన పెళ్లిళ్ల విషయాన్ని దాచి పెట్టి ఓ మహిళ ప్రేమ పేరుతో యువకుడిని పెళ్లి చేసుకుంది. అతని వద్ద నుంచి అందినకాడికి డబ్బు దండుకుంది. తీరా ఆమె గురించి ఆరా తీయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. దాంతో తాను మోసపోయాయని ఆ యువకుడు పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వెంకటగిరి ప్రాంతానికి చెందిన పుల్లంశెట్టి నాగార్జున బాబు (35) సినీ ఇండస్ట్రీలో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. 'బైరవపురం' సినిమా షూటింగ్ సమయంలో చిత్ర నిర్మాతగా వ్యవహరించిన గుడివాడ ఆశా మల్లికతో పరిచయం ఏర్పడింది. సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత ఆ మహిళ నిర్మాత నాగార్జున బాబుకి ఫోన్ చేసి డిన్నర్‌కు ఆహ్వానించింది. డిన్నర్ తర్వాత వారిద్దరి మధ్య శారీరక సంబంధం ఏర్పడింది. కొన్నాళ్ల తర్వాత తాను గర్భం దాల్చానని నాగార్జునకు చెప్పింది. అంతకుముందే తనకు పెళ్లి అయిందనే విషయాన్ని చెప్పి భర్తకు విడాకులు ఇచ్చి పెళ్ళి చేసుకుందామని ఆశా మల్లిక నాగార్జున బాబుకు చెప్పింది. దీనికి కూడా అతను ఒప్పుకోవడంతో ఇద్దరు చిలుకూరి బాలాజీ దేవాలయంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఆమె అతని నుంచి రూ. 18,50,000లను నేరుగా, మరో రూ. 10 లక్షలనును ఆమె బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేయించుకుంది. డబ్బు అందాక ఆమె ప్రవర్తనలో మార్పు గమనించాడు నాగార్జున. తరచూ గొడవలు పడుతుండటంతో ఆమెపై అనుమానంతో వచ్చిన నాగార్జునబాబు ఆరా తీయగా అప్పటికే ఆమెకు రెండు వివాహాలు అయ్యాయని, ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిసింది. కానీ తనకు ఒక వివాహం అయ్యిందని, పిల్లలు లేరని చెప్పి తనను మోసం చేసి పెళ్లి చేసుకుని డబ్బులు కాజేసిందని గ్రహించాడు. గతంలోనూ ఆమె పలువురిపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిసింది. వైజాగ్ గాజువాక పోలీస్ స్టేషన్ లో భరత్ అనే వ్యక్తిపై, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్లో శ్రీనివాస్ అనే వ్యక్తిపై, నార్సింగ్ ఠాణాలో కార్తికేయ అనే వ్యక్తులపై కేసులు నమోదు చేసింది. తనను కూడా బ్లాక్‌మెయిల్ చేసి ఇబ్బందులకు గురిచేస్తుందంటూ నాగార్జున జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆశా మల్లికకు సంబంధించిన మోసాల చిట్టాను పోలీసుల ముందు ఉంచాడు. తాను నమోదు చేయించిన కేసును రాజీ చేసుకోవాలంటే ఆస్తిలో వాటా ఇవ్వాలని బెదిరిస్తోందని నాగార్జునబాబు పోలీసులకు తెలిపారు. ఆశా మల్లికపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అడ్వెంచర్ మూవీ ఊరు పేరు భైరవకోన






యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవ కోనస విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్ , వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం ఫిబ్రవరి16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ వర్ష బొల్లమ్మ'ఊరు పేరు భైరవకోన' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. చిత్రకత చాలా కొత్తగా, అద్భుతంగా అనిపించింది. అసలు ఇలాంటి కథ ఎలా అలోచించగలిగారో అనిపించింది. ఇలాంటి పాత్ర గతంలో ఎప్పుడూ చేయలేదు. చేయగలనా? లేదా? అని ఆలోచించుకోవడానికి కొంత సమయం అడిగాను. తర్వాత ఆనంద్ కంప్లీట్ నేరేషన్ ఇచ్చారు. అది విగానే చాలా ఆనందంగా అనిపించింది. చేయగలననే నమ్మకం కుదిరింది. ఇందులో భూమి అనే పాత్రలో కనిపిస్తాను. భూమి ట్రైబల్ గర్ల్. తన ఊర్లో తనొక్కరే చదువుకున్న అమ్మాయి. చూడటానికి అందంగా అమాయకంగా కనిపిస్తుంది. తప్పుని నిలదీసే ధైర్యం వున్న అమ్మాయి. ఆ పాత్ర బలం సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు అర్థమౌతుంది. స్వాతిముత్యం, మిడిల్ క్లాస్ మేలోడీస్ చిత్రాల్లో గర్ల్ నెక్స్ట్ డోర్ పాత్రల్లో కనిపించాను. ఇందులో మాత్రం గర్ల్ నెక్స్ట్ ఫారెస్ట్ పాత్ర అనాలి ట్రైలర్ లో చూస్తే నాకు ఒక యాక్షన్ సీన్ ఉంటుంది. భూమి పాత్రలో చాలా పవర్ వుంది. నేను హిల్ స్టేషన్(కూర్గ్) నుంచి వచ్చాను. ప్రకృతి జీవితంలో ఒక భాగం. నిజ జీవితంలో కూడా మేము చెట్లు, నదులు, కొండలు, జంతువులని ఆరాధిస్తాం. ఆ రకంగా భూమి పాత్ర నేను రిలేట్ చేసుకునే విధంగా వుందని వివరించారు.

## గుండెపోటుతో 8వ తరగతి విద్యార్థిని మృతి

**సిద్ధిపేట:** గుండెపోటుకు సంబంధించిన విస్మయం కలిగిస్తున్నాయి. ఒకప్పుడు వయసు మళ్లిన వారిలోనే గుండె పోటు సంబంధిత సమస్యలు వచ్చేవి. కానీ ప్రస్తుతం పట్టుమని పాతికేళ్లు కూడా నిండకుండానే గుండెపోటు కారణంగా మరణిస్తున్నారు. ఇలాంటి దారుణ సంఘటనలు దేశవ్యాప్తంగా ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. ఇక ఇటీవల పాఠశాల విద్యార్థులు సైతం గుండెపోటు బారినపడుతుండడం, ఆందోళన కలిగిస్తుంది. చిన్నారుల్లో గుండె పోటు రావడం ఏంటని అటు నిపుణులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఢిల్లీ మెట్రో స్టేషన్‌లో ప్రమాదం

### కూలిన ప్లాట్‌ఫారమ్ సైడ్ వాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మెట్రో గోకుల్‌పురి స్టేషన్‌లో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. గోకుల్‌పురి మెట్రో పింక్‌లైన్ స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్ సైడ్ వాల్‌లో కొంత భాగం కూలిపోయి రోడ్డుపై పడింది. ఉదయం సమయం కావడంతో మెట్రో స్టేషన్ దిగువన వెళ్లే రోడ్డుపై జనం రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా ప్లాట్ పారమ్ సైడ్ వాల్ కూలిపోవడంతో భయాందోళనకు గురి అయ్యారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066